పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01  సంచిక : 74  CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)  సోమవారం 15-6-2026  పేజీలు 12  వెల 5/-

## టీఎంసీ రెబల్స్ ఊహించని ట్విస్ట్..

### నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీతో విలీనం ప్రకటన



**న్యూఢిల్లీ జూన్ 14 :**
తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు బావుటా ఎగురవే సిన రెబల్ ఎంపీలు ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సుమారు 20 మంది టీఎంసీ రెంబల్ ఎంపీలు త్రిపురకు చెందిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ తో విలీనమవుతున్నట్టు ప్రకటిం చారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆదివారం నాడు కలిసి ఈ మేరకు లేఖ అందించారు. అనంతరం తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీతో విలీనం అవుతున్నట్టు ప్రకటిం చారు. టీఎంసీ రెబల్ గ్రూప్‌నకు సారథ్యం వహించిన కకోలి ఘోష్ దస్తిదార్ మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటులో తాము వేరుగా కూర్చుంటామని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పనిచేస్తామని చెప్పారు. 'మాకు మూడింట రెండు వంతుల మెజారిటీ ఉంది. మేము ఎన్డీయేలో భాగంగా ఉంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పనిచేస్తాం' అని కకోల్ ఘోష్ దస్తిదార్ తెలిపారు. కాగా ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి వేటు పడకుండా తప్పించుకునేందుకు టీఎంసీ తిరుగుబాటు ఎంపీలు వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు.

# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 14:**
వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రకృతి విపత్తులపై సమన్వ యంగా పనిచేయాలని ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వర్షాలు, ప్రకృతి విపత్తులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో వర్షాకాల పరిస్థితులు, వరద ముప్పు, పట్టణాలు, గ్రామాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇరిగేషన్, వ్యవసాయం, ఆర్ అండ్ బీ, జలమండలి వంటి విభాగాల ఉన్నతాధికా రులు కూడా పాల్గొని తమ శాఖల సిద్ధతపై వివరాలు అందించారు. ఈ సమావేశంలో వరదల నివారణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల, అత్యవసర సేవల సమన్వయం, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు, ఎప్పటికప్పుడు అప్రమత్తత అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వర్షాల సమయంలో ఆయా ప్రాజెక్టుల దగ్గర వెంటనే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ పద్ధతి ప్రకారం జరగాలని సూచించారు. ఇంజినీర్లు కచ్చితంగా మాన్యువల్‌ను అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారులు ఈ సీజన్‌లో ప్రాజెక్టుల దగ్గర ఉండాలని నిర్దేశించారు. పై అధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ఆదేశిం చారు. ఇరిగేషన్, మెట్రో వాటర్ బోర్డు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని హుకుం జారీ చేశారు. రైతు వేదికలను యూరి యా పంపిణీ కోసం వినియోగించుకోవాలని సూచించారు. రైతు వేదికలో యూరియా పంపిణీ బాధ్యతను స్థానిక అగ్రికల్చర్ అధికారికి అప్పగించాలని ఆదేశించారు. యూరియా పంపిణీలో రెవెన్యూ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీన వర్షం పడిన సమయంలో అధికారులు తీరు సరిగా ఎందుకు లేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అధికారుల మధ్య సమన్వయం ఎందుకు లోపించిందని నిలదీశారు. వాటర్



లాగింగ్ పాయింట్స్, బ్లాక్ స్పాట్స్, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా పనిచేయాలని హుకుం జారీ చేశారు. విద్యుత్ శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఫీల్డ్‌లో అందుబాటులోలేని విద్యుత్ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాజీపడే ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు

### మోదీపై రాహుల్ ఫైర్



న్యూఢిల్లీ: అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయ నావికుకులు మరణించడంపై అగ్రదేశం తీరు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైఖరిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అగ్రరాజ్యం ఆదేశాలకు ప్రధాని లొంగిపోయారని అన్నారు. రాజీపడే ప్రధాని దేశ గౌరవాన్ని ఎలా కాపాడగలుగుతారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రశ్నించారు. హోర్ముజ్ జలసంధి సమీపంలో తామ జరిపిన మిలటరీ దాడుల్లో ముగ్గురు భారతీయుల నౌకలు మరణించినప్పటికీ అమెరికా పశ్చాత్తాప పడటం కానీ క్షమాపణ చెప్పడం కానీ జరగలేదన్నారు. ఇందుకు బదులుగా ఆదేశాలు జారీ చేస్తోందని, మోదీ మాత్రం విధేయత చూపుతున్నారని అన్నారు. అమెరికా ఆదేశాలను తక్షణం పాటించాలని, ఉల్లంఘలను సహించేది లేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని రాహుల్ తప్పుపట్టారు. వాషింగ్టన్ ఇస్తున్న ఆదేశాలను, ఆ దేశం వాడుతున్న భాషను ఏ సార్వభౌమాధికార దేశం అంగీకరించదన్నారు. ఇందుకు భిన్నంగా మోదీ విధేయ సేవకుడిగా, అమెరికా ఆదేశాలకు తలొగ్గుతున్నారని విమర్శించారు. రాజీపడే ప్రధాని దేశ గౌరవాన్ని ఎప్పటికీ కాపాడలేరని అన్నారు. దేశాన్ని అవమానించే వాళ్ల నియంత్రణలో ఆయన ఉన్నారని, దేశ ప్రజలంతా ఇది గమనించాలని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తెలంగాణలో భారీ వర్షాల హెచ్చరిక..

## 7 జిల్లాలకు అలర్ట్



**హైదరాబాద్, జూన్ 14:**
తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రుతుపవనాల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో 7 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే వచ్చే 4 నుంచి 5 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రుతుపవనాల విస్తరణతో పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల సమయంలో అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడరాదని హెచ్చరించారు. వ్యవసాయ రంగానికి ఈ వర్షాలు ప్రయోజనకరంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో నీటి నిల్వలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# బీరుట్‌పై దాడులు చేయకుండా ఉండాల్సింది..

## ఇజ్రాయెల్‌పై ట్రంప్ అసంతృప్తి..

**వాషింగ్టన్, జూన్ 14 :**
లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ తాజాగా నిర్వహించిన వైమానిక దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీరుట్‌పై దాడులు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఈ దాడుల వల్ల ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి విఘాతం ఏర్పడవచ్చని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలపై దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అయితే ఈ దాడులు ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచే ప్రమాదం ఉందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని మరింత దిగజార్చే చర్యలను నివారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరు పక్షాలూ సంయమనం పాటించాలని సూచించారు 'ముప్పుల నుంచి తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది అయితే అది ప్రతిస్పందించిన దాడి చాలా చిన్నది, అర్థరహితమైనది. ఇరు పక్షాలూ తదుపరి సైనిక చర్యలకు దూరంగా ఉండాలి. ఇకపై లెబనాన్‌లో ఎక్కడా ఇజ్రాయెల్ దాడులు



చేయకూడదు. అలాగే హెజ్‌బొల్లాతో సహా మరే ఇతర పక్షం కూడా ఇజ్రాయెల్‌పై దాడులు చేయకూడదు. ఇది ఒక సుదీర్ఘమైన, సుందరమైన శాంతికి నాంది కావచ్చు. దీనిని మనం చేజార్చుకోవద్దు' అని ట్రంప్ పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం..

### 14 మంది మృతి



**ఢిల్లీ, జూన్ 14**
మహారాష్ట్రలోని పండరీపూర్ సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భక్తులను తీసుకెళుతున్న ఓ వ్యాన్ అదుపుతప్పి వ్యవసాయ బావిలో పడిపోవడంతో 14 మంది అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భక్తులు పండరీపూర్ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలా నికి చేరుకున్న రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. బావిలో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు గజ ఈతగాళ్లు, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికే 14 మంది మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. మరికొందరి కోసం గాలింపు చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బావిలో నీరు ఎక్కువగా ఉండటంతో రక్షణ చర్యలు కష్టంగా మారినట్లు సమాచారం. ప్రమాద సమయంలో వాహనంలో మొత్తం ఎంతమంది ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనతో పండరీపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. భక్తుల మృతి పట్ల స్థానికులు, అధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# నన్ను తరిమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదు: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్14:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని అంబర్ పేటలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలుకు కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు.

మెట్రోకు నగదు ఇవ్వకుంటే తాము రాజీనామా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తనను తరిమికొడతామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని గుర్తు చేశారు. అయితే తాను బీఆర్ఎస్ కార్యకర్తను కాదని.. బీజేపీ కార్యకర్తనని తెలిపారు. తనను తరిమికొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద ఇంకా పుట్టలేదని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డలను కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎవరు రాజీనామా చేస్తారో చెప్పాలంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలను ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టారని.. 2028లో ఈ ఆటను బీజేపీ ముగిస్తుందన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

## చిన్న తప్పులకూ ఉద్యోగ బహిష్కరణ సరికాదు..

### సుప్రీంకోర్టు



**ఢిల్లీ, జూన్ 14**
ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగి చేసిన చిన్నతప్పులకు ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అత్యంత కఠినమైన శిక్ష అని తెలిపింది. తీవ్రమైన దుష్ప్రవర్తన నిరూపితమైతేనే ఉద్యోగ బహిష్కరణ శిక్ష వేయాలని పేర్కొంది. చిన్నచిన్న తప్పులకు ఉద్యోగం నుంచి తీసేయడం అన్యాయమని చెప్పింది. ఉద్యోగి చేసిన తప్పు తీవ్రత, దాని ప్రభావం, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని శిక్ష విధించాలని న్యాయస్థానం సూచించింది. 'శిక్ష అనేది చేసిన తప్పుకు తగినట్లుగా ఉండాలి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉద్యోగిపై ఉన్న ఆరోపణల తీవ్రత ఆధారంగా మాత్రమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, ప్రతి తప్పుకు ఉద్యోగ బహిష్కరణే పరిష్కారం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. క్రమశిక్షణా అధికారులు నిర్ణయాలు తీసుకునే సమయంలో న్యాయం, మానవత్వం రెండింటి మధ్య సమతుల్యత పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఉద్యోగి భవిష్యత్తు, కుటుంబ పరిస్థితులు తదితర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగులకు సంబంధించిన క్రమశిక్షణా చర్యల విషయంలో మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు: భట్టి విక్రమార్క

**మంచిర్యాల, జూన్ 14**
బొగ్గు నిల్వలు మాయమైనట్లుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో శ్రీరాంపూర్ ఓసీపీ వద్ద సింగరేణి అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. సింగరేణి కార్మికుడి శ్రమ, చెమటని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిపై చేస్తున్న ఆరోపణలతో తన మనసు కలచి వేసిందని.. అందుకే అధికారులతో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశామని వివరించారు. మీ రాజకీయాల కోసం, స్వార్థం కోసం తెలంగాణ భవిష్యత్తు అయిన సింగరేణిని అపహాస్యం చేయొద్దని హితవు పలికారు. బొగ్గును వెలికి తీసిన తర్వాత గ్రేడ్‌ల వారీగా స్టాక్ పెడతామని వివరించారు. నిల్వలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని వివరించారు. బొగ్గు తరలించే వాహనాలకు జీపీఎస్ సైతం ఉంటుందని స్పష్టం చేశారు. విజిలెన్స్ మానిటరింగ్ కూడా ఉంటుందని చెప్పుకొచ్చారు. కిలో బొగ్గు బయటకు వెళ్లే అవకాశం లేదని తేల్చిచెప్పారు. ఎస్ఐఆర్‌ను అడ్డంపెట్టుకొని అసలైన ఓటర్లను తొలగించే కుట్ర జరుగుతోందని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఓటు లేకపోతే పౌరసత్వానికి ప్రమాదం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇవాళ మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావ్, ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్‌కి మద్దతు తెలిపే వారిని



ఏఐ టెక్నాలజీతో లిస్టు ఔట్ చేస్తున్నారని.. వారందరిని హోల్డ్‌లో పెడుతున్నారని తెలిపారు. బీజేపీ నేతలు చాలా ప్లాన్డ్‌గా ఓట్ల తొలగిస్తున్నారని అన్నారు.

# వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**రైతులు అధైర్యపడొద్దు -ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**జిల్లాలో యూరియా కొరత లేకుండా ఆన్‌లైన్ విధానంలో సరఫరా చేస్తాం.**

**పెద్దాపూర్, లక్ష్మాపూర్ వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్.**



**మీడియా టుడే అచ్చంపేట జూన్ 14):**
అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్దాపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో ఐకేపీ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల భారీ వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్, రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శనివారం కురిసిన భారీ వర్షాలకు వరి ధాన్యం తడిసిన విషయం తన దృష్టికి వచ్చినందున కొనుగోలు కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించినట్లు కలెక్టర్ తెలిపారు. తడిసిన ధాన్యాన్ని ఎక్కువ కాలం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా వెంటనే బాయిల్ మిల్లులకు తరలించాలని, ఇందుకోసం రవాణా ఏర్పాట్లను వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్, ఐకేపీ, మెప్మా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం నిల్వలు, తేమ శాతం, తూకం ప్రక్రియ, హమాలీల ఏర్పాటు, రవాణా సదుపాయాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని రక్షించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రైతులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం తడవడం, కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతుందనే ఆందోళన రైతుల్లో కనిపించడంతో వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల శ్రమ వృథా కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు, జాప్యాలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతంగా తూకాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే బాయిలర్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు చెల్లింపులు కూడా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులు ఈ వర్షాకాల సాగు సీజన్‌కు అవసరమైన యూరియా ఎరువుల లభ్యతపై కొరత లేకుండా చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈసారి ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.రైతుల విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లాలో యూరియా కొరత తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్‌లైన్ విధానంలోనే యూరియా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. అవసరమైన నిల్వలను ముందుగానే సమకూర్చి ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగు సలహాలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సూచించారు. ఈ వర్షాకాల వ్యవసాయ సీజన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన సేవలు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహా రావు, ఉప్పునుంతల మండలం తాహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లైస్ శాఖ, ఐకేపీ, మెప్మా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

**జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు డ్యాగ అనిల్ కుమార్.**



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 14):**
నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటు న్నాయని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫీజులను ఇష్టానుసారంగా పెంచుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై వేల రూపాయల అదనపు భారం మోపుతున్నారని మండిపడిందని .పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ప్రత్యేక కోచింగ్, డిజిటల్ క్లాసులు వంటి పేర్లతో విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొంది. కొన్ని పాఠశాలలు 6వ తరగతి నుంచే ఐఐటీ, నీట్ ఫౌండేషన్ పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతూ, వారి బాల్యాన్ని నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడిగా చూసే కార్పొరేట్ విద్యా మాఫియాపై ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేసిందని. జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అక్రమ ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న యాజమాన్యాల గుర్తింపుతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి చెక్ పెట్టాలని, లేకపోతే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడిలు చేపడతామని హెచ్చరించారు విద్య హక్కు -- వ్యాపారం కాదువిద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే యాజమాన్యాలను ప్రభుత్వం ఉపేక్షించవద్దని కోరారు.

# భారత మిర్చి కన్సైన్మెంట్స్‌ను నిరాకరించిన చైనా



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భారత మిర్చి కొనుగోలు కోసం చైనా ప్రముఖ దేశమని చెప్పవచ్చు. ఇటీవల భారత దిగుమతి కన్సైన్‌మెంట్స్‌ను చైనా నిరాకరించిన తాజా వార్తగా భారత మిర్చి కన్సైన్‌మెంట్స్‌ను డెలివరీ తీసుకునేందుకు నిరాకరించింది. భారత మిర్చిలో మోనాడియో ఫాస్ఫేట్ అవశేషాలు అధికంగా ఉన్నాయని ఆరోపిస్తూ దాదాపు మూడు కన్సైన్‌మెంట్ల డెలివరీ తీసుకునేందుకు నిరాకరించింది. అంతేకాకుండా మరికొన్ని గుణాత్మక వ్యాపారులను సస్పెండ్ చేసింది. ఈ ఏడాది చైనాకు 3 వేల కంటైనర్ల మిర్చి ఎగుమతి చేయబడింది. ఇందులో అత్యధిక తేమ మరియు 10--15 శాతం కీటక అవశేషాలు ఉన్నట్లు కొనుగోలుదారులు గుర్తించారు. ఒలియోరెసిన్ వెలికితీసేందుకు ఈ రకం మిర్చి 1.50--1.90 లక్షల టన్నుల వరకు చైనా దిగుమతి చేసుకుంటున్నది. చైనా అనుసరిస్తున్న ధోరణితో భారత మిర్చి ఎగుమతి వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కొందరు మిర్చి ఉత్పత్తిదారులు దీనిని పురుగుమందుగా ఉపయోగించేవారు. చైనా అంతర్జాతీయ వాణిజ్య విధానాలను అనుసరించి, ఆహార భద్రత కోసం పురుగుమందుల మరియు జీవుల (జీఎంపీ)కు సంబంధించిన ప్రమాణాలను కఠినంగా తనిఖీ చేయడం ప్రారంభించింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం బలమైన చర్యలు ఈ దేశాల మధ్య వాణిజ్యం కొనసాగడమే అవకాశం ఉంది. 2024--25లో భారత 31 శాతం వృద్ధితో 2 లక్షల 26 వేల టన్నుల మిర్చి చైనాకు ఎగుమతి చేసింది. భారత ఎగుమతి చేసిన మిర్చిలో మోనాడియో ఫాస్ఫేట్ భద్రతా ఆందోళనలకు కారణమైందని యూరో--టెక్నాలజీ సెంటర్ (ఎన్‌పీసీ) వర్గాల హెచ్చరికలు ఉన్నాయి. దేశీయంగా చేక ధరలను ఆకర్షణగా తీసుకుని 2024--25 పై పంటమొత్తం సరుకు కొనుగోలు చేసి నిల్వ చేసినట్లు తెలుస్తోంది.

# సినీ నటుడు విజయ్ దేవరకొండ దంపతులు స్వగ్రామానికి రాక

**9,10 తరగతి మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ**

**సొంత గడ్డపై మెరిసిన ప్రతిభ కు అండగా నిలిచిన నాయకుడు విజయ్ దేవరకొండ**

**అచ్చంపేట విద్యా చరిత్రలో సువర్ణ అధ్యాయం! - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 14):**
అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, వారి ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక అద్భుతమైన విద్యా పురస్కారాల మహోత్సవం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం తుమ్మలపేట గ్రామంలో ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ నటుడు విజయం దేవరకొండ దంపతులు ఆదివారం స్వగ్రామమైన తుమ్మన్పేట గ్రామానికి విచ్చేసి ప్రతిభగల 9వ మరియు 10వ తరగతులలో అత్యుత్తమ మార్కులు సాధించిన మన నియోజకవర్గ పరిధిలోని 188 మంది మెరిట్ విద్యార్థిని విద్యార్థులకు భారీ ఆర్థిక ప్రోత్సాహకం మరియు చెక్కుల పంపిణీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూమన అచ్చంపేట నియోజకవర్గం, పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన మన సొంత బిడ్డ, సినీ నటుడు విజయ్ దేవరకొండ - రష్మికల నూతన వివాహ సందర్భంగా, వారి దాతృత్వంతో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అమృత హస్తాల మీదుగా ఈ ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ప్రథమ బహుమతి (టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు): ?10,116/-ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులకు: ?5,116/- విద్యార్థులకు అందజేయడం జరిగిందని,అచ్చంపేట నియోజకవర్గంలో విద్యార్థులకు నియోజకవర్గ విద్యా రంగాన్ని తీర్చిదిద్దడంలో ఆయన చూపిస్తున్న చొరవ, నిరంతర తపన వర్ణనాతీతం అనిసొంత ఊరి బిడ్డ అయిన విజయ్ దేవరకొండను ఇక్కడి విద్యార్థుల ప్రతిభను ఒకే వేదికపైకి తెచ్చి, పిల్లల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారని,నూతన వధూవరులకు అభినందనలు తెలిపారు సొంత గడ్డపై మమకారం! వివాహం అనేది జీవితంలో ఒక మధురఘట్టం. కానీ ఆ సంతోషాన్ని తన సొంత నియోజకవర్గ విద్యార్థుల చదువుల వెలుగుల కోసం అంకితం చేసిన మన పోలిశెట్టిపల్లి వాసి విజయ్ దేవరకొండ, మరియు వారి ధర్మపత్ని రష్మిక ఉదారతకు మన అచ్చంపేట ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. నూతన వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ స్టార్ కపుల్ జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తు న్నామని అన్నారు వారి.దాతృత్వం మరువలేనిదని మన అచ్చంపేట విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదు. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే ఆకాశమే హద్దుగా రాణిస్తారు. సొంత ఊరిపై ప్రేమతో మన పిల్లల చదువుకు అండగా నిలిచిన తమ్ముడు విజయ్ దేవరకొండ, రష్మికలకు నా అభినందనలు. అచ్చంపేట నియోజకవర్గ విద్యార్థుల ఉన్నత చదువులకు, వారి ఉజ్వల భవిష్యత్తుకు నా వంతు సపోర్ట్ ఎల్లవేళలా ఇలాగే ఉంటుందని అన్నారు.ఈ అద్భుతమైన ప్రోత్సాహకాన్ని అందుకున్న 188 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు. ఈ స్ఫూర్తితో మీరంతా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మన అచ్చంపేట కీర్తిని దశదిశలా చాటాలని కోరుకుంటున్నామని అన్నారు.

## గట్టు తుమ్మన్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్.



**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 14):**
టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్య క్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం అచ్చంపేట నియో జకవర్గం బల్మూరు మండలం గట్టు తుమ్మన్ గ్రామంలో గ్రామ సర్పంచ్ వంగ బాల నారాయణ గౌడ్ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ వంగగిరి వర్ధన్ గౌడ్, రాజ వర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవంచ మహేష్, మాజీ ఉప సర్పంచ్ మధు గౌడ్, గట్టు తుమ్మన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,రైతులు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమామహేశ్వర స్వామి అమ్మవార్లను కుటుంబంతో దర్శించుకున్న జిల్లా కలెక్టర్.





**మీడియా టుడే అచ్చంపేట (జూన్ 14):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన ప్రముఖ పుణ్యక్షేత్రం ప్రకృతి సోయగాల నడుమ వెలసిన ఉమామహేశ్వర దేవస్థానం ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తమ కుటుంబ సభ్యులతో కలసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పార్టీలకు ఆలయ చైర్మన్, సిబ్బంది, అర్చకులు, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్కు స్వామివారికి ఆశీస్సులతోపాటు తీర్థప్రసాదాలు అందించారు.

## 58 డివిజన్ నందు ప్రారంభం అయిన వర్క్ లను పరిశీలిస్తున్న శెట్టి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంజూరు చేసిన కోటి రూపాయల నిధులలో భాగంగా నేడు డివిజన్ నందు వర్క్ లను ప్రారంభించటం జరిగింది. 58 డివిజన్ వివేకానంద నగర్ నందు ప్రారంభించిన ఐన పనులను పరిశీలిస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు , సుంకిరెడ్డి అశోక్ రెడ్డి, నెల్లూరి వీరభద్రం, వై పి ఎస్ రామయ్య, ధర్మయ్య, కాంట్రాక్టర్ పాలకుర్తి కృష్ణ తదితరులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల హయాంలో అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతున్నారని డివిజన్ ప్రజలు తరపున మంత్రి తుమ్మల కు అభినందనలు తెలియచేసారు.

సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండ

## 13 మంది లబ్ధిదారులకు రూ. 6,64,500/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 14 :**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ఎంతో అండగా నిలుస్తోందని పటాన్‌చెరు నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,64,500/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అనారోగ్యం, ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి గొప్ప భరోసాను కల్పిస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉంటాను" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డును బాగు చేసుకున్న యువకులు



**నడిగూడెం జూన్ 14(మీడియా టుడే)-:**
నడిగూడెం మండలం ఎక్లాస్కన్ పేట తండా నుండి ఎక్లాస్ కన్ పేట గ్రామానికి వెళ్ళే రహదారి గుంతల తో పాదచారులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తున్న పరిస్థితిని గమనించిన తండా యువకులు శ్రమదానం చేసి కంకరతో గుంతలను పూడ్చి ఆదివారం నాడు బాగు చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపి రాథోడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మార్గాన్ని బాగు చేయించాలని కోరారు. అసలు వర్షాకాలం పాఠశాలలు కళాశాలలు పున ప్రారంభం అవుతున్న పరిస్థితులలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని తండా యువకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమలో యూత్ సభ్యులు లావుడ్యా పవన్ కళ్యాణ్,సాయి కిరణ్ నాయక్ ,సైద నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు...

మీడియా టుడే
సోమవారం, జూన్ 15 2026

## సెలవు దినంలోనూ పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు

**తొర్రూరు, జూన్ 14 (మీడియా టుడే)**



మండలం లోని చీకటా యపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా బురదమయంగా మారి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోకలు సాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్ సెలవు దినమైనప్పటికీ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పాఠశాల ప్రాంగణంలో మట్టిని పోయించి సరిచేసే పనులను చేపట్టారు. దీంతో పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా మారడంతో పాటు విద్యార్థులు సురక్షితంగా సంచరించే పరిస్థితులు ఏర్పడ్డాయి.మార్చి నెలలో ప్రధానోపాధ్యాయులుగా చార్జ్ తీసుకున్నప్పటి నుండి పాఠశాల అభివృద్ధిలో కృషి చేస్తూ దాతల సహకారంతో పాఠశాల తరగతి గదులకు దాత సహకారంతో రంగులు వేయించి పాఠశాలకి కొత్త రూపాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు గుర్తించి విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం కృషి చేశారు.విద్యార్థుల సంక్షేమం, పాఠశాల అభివృద్ధి పట్ల ప్రధానోపాధ్యాయులు చూపిన బాధ్యతాయుత వైఖరిని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడంలో ప్రధానోపాధ్యాయులు ముందుండడం ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మల్లంపల్లిలో రైస్ మిల్లు వ్యర్థాల కలకలం

**కలుషిత నీటితో పంటపొలాలు నాశనం**

**మంత్రి సీతక్క జోక్యం కోరుతున్న రైతులు**



**జేడీ మల్లంపల్లి, జూన్ 14(మీడియా టుడే )**
ములుగు జిల్లా మల్లంపల్లి మండలం దేవినగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఒక పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు నుండి రహస్యంగా అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా విడుదలవుతున్న ఉడకబెట్టిన బియ్యం వ్యర్థ జలాలు సమీపంలోని వాగులు, నదుల్లోకి చేరి నీటి వనరులను, వ్యవసాయ భూములను పూర్తిగా కలుషితం చేస్తున్నాయి. ఈ విషతుల్యమైన, దుర్వాసనతో కూడిన నీటి వల్ల భూములు సారం కోల్పోయి పంట దిగుబడి రాక రైతులు అప్పులపాలవుతుండటంతో, తరతరాలుగా వ్యవసాయంపైనే ఆధారపడిన అనేక కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి వలసల బాట పడుతున్నాయి. ఇంతటి తీవ్రమైన పర్యావరణ విపత్తు జరుగుతున్నా కాలుష్య నియంత్రణ, రెవెన్యూ అధికారులు మౌనంగా ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, ఒక రైస్ మిల్లు లాభాల కోసం వందల ఎకరాల భూములను, రైతుల బతుకులను బలిపెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తూ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క తక్షణమే స్పందించి సదరు మిల్లుపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని స్థానిక రైతులు కన్నీటి పర్యంతమవుతూ డిమాండ్ చేస్తున్నారు.

## 16న ఘనంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు జన్మదిన వేడుకలు

**అంబర్ పేట జూన్ 14(మీడియా టుడే) :**




కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారుడు వి. హనుమంతరావు జన్మదిన వేడుకలను ఈ నెల 16వ తేదీన ఆయన నివాసంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిపిసిసి ప్రధాన కార్యదర్శ రాజబోయిన లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.బీసీల హక్కుల సాధనకు అనేక పోరాటాలను చేశారని వివరించారు.పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించే వి. హనుమంతరావు జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలన్నారు.

# సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 14, 2026:** సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ సందర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, సింగరేణి సి ఎం డి బుద్ధ ప్రకాష్ జ్యోతి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డి.సి.పి. ఎ.భాస్కర్, సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్లు, సింగరేణి కార్మిక సంఘం ప్రతినిధి జనక్ ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైన్ సందర్శనలో భాగంగా రక్షణ పద్ధతులు, బొగ్గు నాణ్యత, ఉత్పత్తి ఉత్పాదకత, నిల్వ, రవాణా వంటి అంశాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ 10, 11 బొగ్గు ఉత్పత్తి, బొగ్గు నిల్వ ప్రదేశాలు, రికార్డులు పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్మికులు శ్రమ, చెమట తో బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థను అభివృద్ధి చేయడమే కాకుండా దేశానికి వెలుగులు అందిస్తున్నారని, వారి ఆత్మ గౌరవం కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. వీటిని అపహాస్యం చేస్తూ కొంత మంది అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అని, ఇందులో ప్రతి అంశం పారదర్శకంగా జరుగుతుందని, సింగరేణి సంస్థ తెలంగాణ ఆస్తి అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి రావాలని తెలిపారు. కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం అధునాతన వైద్య పరికరాలు, నూతన వైద్య విధానాల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో నవీకరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి పిల్లల విద్యకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని, సింగరేణి కార్మికుల పిల్లలకు యు.పి.ఎస్.సి. పరీక్షలు, ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, సంబంధిత శాఖల అధికారులు, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుప్త దానం కంటే “రక్తదానం” గొప్పది

**మానవత్వంతో రక్తదానం చేయడశీ - రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల ఉద్ఘటన**

**నిజామాబాదు జూన్14 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రేస్ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లోక్ భవన్ లో జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేసి అవార్డులను రక్త దాతలకు రక్త ప్రోత్సాహకులకు సంస్థలకు రక్తనిధులకు అందజేశారు. దీంట్లో భాగంగా నిజాంబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య తరపున ప్రకాష్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజాంబాద్ పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అత్యధిక రక్తదానాలు చేయించినందుకు అవార్డు ప్రదానం చేయడం జరిగింది అలాగే జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామన్ రెడ్డి తరఫున జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ ఎమ్మార్వో వర్ని వీరికి అత్యధిక సంఖ్యలో రక్తదాతలను ప్రోత్సహించినందుకు ఈ అవార్డును అందజేయడం జరిగింది ఈ అవార్డుల కార్యక్ర మంలో జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ కోశాధికారి కర్నూరవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు సూర్యనా రాయణ హాజరైనారు. ఈ సంద ర్భంగా లోక్ పవన్ లో



రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అందులో 87 సార్లు రక్తదానం చేసిన తోట రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ శివ ప్రతాప్ శుక్ల ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

**డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు**



**మీడియాటుడేనేలకొండపల్లిజూన్ 14**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నాయని ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ కార్యదర్శి బొడ్డు మధు.తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నేలకొండపల్లిలో మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఫీజులను ఇష్టానుసారంగా పెంచుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై వేల రూపాయల అదనపు భారం మోపుతున్నారని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పుస్తకాలు,యూనిఫాంలు, రవాణా, ప్రత్యేక కోచింగ్, డిజిటల్ క్లాసులు వంటి పేర్లతో విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.కొన్ని పాఠశాలలు 6వ తరగతి నుంచే ఐఐటీ, నీట్ ఫౌండేషన్ పేరుతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతూ,వారి బాల్యాన్ని నాశనంచేస్తున్నాయని ఆవేదనవ్యక్తంచేశారు.విద్యార్థుల భవిష్యత్తును పెట్టుబడిగాచూసే కార్పొరేట్ విద్యా మాఫియాపై ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,అక్రమ ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న యాజమాన్యాల గుర్తింపు రద్దు చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని మధుకోరారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తీసుకువచ్చి ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి చెక్ పెట్టాలని,లేకపోతే విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడిలు చేపడతామని ఆయన హెచ్చరించారు.విద్య హక్కువ్యాపారం కాదువిద్యార్థులభవిష్యత్తుతోచెలగాటమాడేయాజమాన్యాలను ప్రభుత్వం ఉపేక్షించవద్దని మధు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**మానాల మోహన్ రెడ్డి**

**నిజామాబాదు జూన్14 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మానాల మోహన్ రెడ్డి , జువడి నర్సింగ్ రావు పాల్గొన్నారు.రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాల గ్రామ ఉమ్మడి మానాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి , రాష్ట్ర వెలమ కార్పొరేషన్ అధ్యక్షులు జువడి నర్సింగ్ రావు పాల్గొన్నారు ఈ రెండు వందల సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు పథకాలు ఇందిరామ్మా ఇల్లు పథకం గృహజ్యోతి పథకం ఉచిత బస్సు ప్రయాణం రైతుకు సన్నా వడ్ల బోనస్ రైతుబంధు రైతు భరోసా 500 కే గ్యాస్ సిలిండర్ అర్హులందరికీ రేషన్ కార్డులు ఈ విధంగా ఒకొకటిగా ఆరు గ్యారంటీలు పూర్తి చేసుకుంటూ వెళుతున్నాం ఈ విషయాలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళాల్సిందిగా కార్యకర్తలకు సూచిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన సెక్రటరీ జలపతి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంగ నరసయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి లక్ష్మణ్ నాయక్ భీంగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జేజె నర్సయ్య భీమ్ మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నారాయణ వివిధ గ్రామాలకు



సంబంధించిన సర్పంచులు ఉప సర్పంచ్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక గిరిజనేతర భూముల్లో స్థానికేతర గిరిజనులు భూ ఆక్రమణ

**చట్టాలను అడ్డుపెట్టుకుని ఆక్రమణలకు పాల్పడుతున్నారని గిరిజనేతరుల ఆవేధన**

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 14 (మీడియా టుడే)**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ క్రాస్ రోడ్ రాళ్ళకుంట చెరువు శివారు భూములలో స్థానికేత గిరిజనులు, పూర్వం నుండి ఉంటున్న స్థానిక గిరిజనేతరుల పంట పొలాల భూముల్లో ఆక్రమణకు పాల్పడుతుండడంతో ఆదివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరుగుతుందని సమాచారం తెలుసుకున్న ఏటూరునాగారం ఎస్సై బొంకురి మహేష్ తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానిక గిరిజనేతర రైతులకు, భూఆక్రమణకు వచ్చిన స్థానికేతర గిరిజనులకు నడుమ జరుగుతున్న వాగ్వాదాన్ని అడ్డుకుని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. స్థానికేతర గిరిజనుల వివరణ ఇలా ఉంది మేము ఆదివాసీయులం ఈ ప్రాంతంలో ఎక్కడి భూము లలో అయిన మే ము ఉండే హక్కులు రాజ్యాంగం మాకు చట్టాలు కల్పించిందని, అందుకే మేము ఈ భూములలో



నివాసాలు ఏర్పాటు చేసుకుంటామని ఎస్సైకి తెలిపారు.స్థానిక గిరిజనేతరుల వివరణ ఇలా ఉంది. మేము పూర్వం నుండి ఈ భూములలో సాగుచేసుకుంటూ జీవనం పొందుతున్నాము ప్రాణాలైన వదిలేస్తాం భూముల జోలికి వస్తే ఊరుకోమని, వేర్వేరు ప్రాంతాల్లోంచి ఇక్కడికి వచ్చి కబ్జాలకు పాల్పడి గిరిజన, గిరిజనేతరులుగా విభజిస్తూ తగాదాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని ప్రజాస్వామ్య బద్దంగా పోరాటం చేస్తూ స్థానికేతరుల ఆగడాలను అడ్డుకుంటామని ఎస్సైకి వివరనిచ్చారు.ఇరువర్గాల వివరణ విన్న ఎస్సై ఇలా అన్నారు. ఖాలీగా ఉన్న భూములలో ఈ విధంగా గుడిసెలు వేసుకోవచ్చని మీ వద్ద ఏమైన జీవోలు ఉంటే తీసుకురండీ అంతేకాని ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలా ఘర్షణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలుంటాయని ఎస్సై మహేష్ తెలిపారు.

# ప్రజలకుఅందుబాటులో అదునాతన వైద్య సేవలు

### 142మందురోగులకువైద్యసేవలు - ఎన్ జిఆర్ ఫౌండేషన్ చైర్మన్

### ఏటుకూరి రామారావు



**నేలకొండపల్లి మీడియా టుడే ప్రతినిధి జూన్14**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాల ంలో జరిగిన 42వ నెల నెలా వైద్య శిబిరం విజయవం తమైంది. ఈవైద్య బిరంలో142 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు.వైద్య శిబిరంలో షుగర్,బీపీ జీర్ణకోశ సమస్యలకు,దంత వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకుడాక్టర్లు పరీక్షలునిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకుని రంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ పాటుపడుతుందని తెలియజేశారు.వైద్య సేవలు అందించిన డాక్టర్ భారవి చీకటి ఎండి, డీఎం, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి సుబ్బారావు వైద్య నిపుణులు డాక్టర్ వెచ్చ సంపత్కువైద్య సేవలకు సహకారం అందించిన వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్ తానీష, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సెక్రటరీ కే వీ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చెఱువు నరసింహారావు, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు,ట్రస్ట్ సభ్యులు, కొంగర నారాయణరావు,ే ఖక్ జమాల్ పాషా, గుత్తాలక్ష్మీ నరసయ్య, వాలంటీర్ సేవలు అందించిన వల్లంచెట్ల భాస్కరరావు,చిట్లా భాస్కరరెడ్డి, షేక్ అబ్దుల్ నబీ, దండా సైదారావు,మంకెనపల్లి నరసింహారావు,కొత్తా సోమశేఖర్, షేక్ అబ్దుల్ రహీం, సిరికొండ నాగేశ్వరరావు, సిరికొండ ఉమామేశ్వరి,సామాల మల్లికార్జునరావు, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా ఆరూర్ గ్రామ ఉపసర్పంచ్ గొడ్డేటి వెంకన్న ఏకగ్రీవ ఎన్నిక

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ జూన్ : 14**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు వలిగొండ మండల ఉప సర్పంచ్ లు సమావేశమై మండల ఉప సర్పంచ్ ల కార్యవర్గాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సురకంటి శ్రీధర్ రెడ్డి సహాయ కార్యదర్శి బోదాసు స్వాతి వెంకటేష్ కోశాధికారి బుంగమట్ల జయ ల ఆధ్వర్యంలో సమావేశమై వలిగొండ మండల ఉపసర్పంచ్ ల ఫోరం కమిటీ అధ్యక్షులుగా అరూర్ గ్రామ ఉప సర్పంచ్ గొడ్డేటి సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మండల ఉప సర్పంచ్ ల ఫోరం కార్యవర్గం అధ్యక్షులుగా గొడ్డేటి సత్యం ఉపాధ్యక్షులుగా వడ్డెమాను దేవేందర్, పెద్ద బోయిన చంద్రకళ, శ్రీనివాస్, కార్యదర్శులుగా వలిగొండ గ్రామ ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేశం, వేములకొండ గ్రామ ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్, కార్యనిర్వాహణ అధ్యక్షులుగా మీసాల నరేష్, కార్యదర్శిగా పల్లెపు శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా కుసంగి రాములు, కోశాధికారిగా ప్రశాంత్, గౌరవ సలహాదారులుగా సల్లా ఐలయ్య, బి. శ్రీనివాస్, రావుల ధనలక్ష్మి పద్మా రెడ్డి, పసల బాలస్వామి తదితర ఉప సర్పంచులు కార్యవర్గ వర్గ సభ్యులుగా జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు సురకంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీడియా ద్వారా తెలుసుకున్న సమాచారం రాష్ట్రంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచిలా చెక్కు పవర్ ను రద్దు చేస్తారని రావడంతో రాష్ట్రంలోని ఉపసర్పంచ్ లు ఏకమై రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలు మండల కమిటీలు నియమించడం జరుగుతుందని ఈ కమిటీల ద్వారా ఉపసర్పంచ్ ఐక్యతను చాటుతూ సర్పంచ్ విధులు, హక్కులను కాపాడుకోవడం కోసం రాబోయే రోజులలో అందరం కలిసికట్టుగా పనిచేసి తమ సమస్యలను తమ అందరం ఐక్యతగా ఉండి సాధించుకోవాలని ఈ సందర్భంగా ఆయన వలిగొండ మండల ఉపసర్పంచ్ ల సమావేశంలో కోరారు. అనంతరం మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన గొడ్డేటి సత్యం మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్ ల సమస్యలపై హక్కులపై తమ వంతు బాధ్యతగా అందరి సహకారంతో ఉప సర్పంచ్ ల హక్కులను కాపాడుకోవడం కోసం మండలంలోని ఉపసర్పంచ్ లు ఐక్యతగా ఉండి తమ యొక్క విధులను కాపాడుకోవాలని వలసిందిగా ఈ సందర్భంగా ఉప సర్పంచ్ లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కార్యవర్గాన్ని ఉపసర్పంచ్ లు అందరు కలసి కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.



# కండ్లకోయ ప్రజా రహదారిని వెంటనే పునరుద్ధరించాలి

### రెవెన్యూ రికార్డులు, కోర్టు ఉత్తర్వులను గౌరవించాలి: ప్రొఫెసర్ డాక్టర్ బి. రతన్ రెడ్డి డిమాండ్

### ఆరు సార్లు పునరుద్ధరించిన రోడ్డుకు మళ్లీ అడ్డంకులు సృష్టించడం సరికాదు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 14):**

మేడ్చల్ జిల్లా కండ్లకోయ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 135, 136లో ఉన్న 40 అడుగుల ప్రజా రహదారిని వెంటనే శాశ్వతంగా పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డాక్టర్ బి. రతన్ రెడ్డి డిమాండ్ చేశారు.మూడు దశాబ్దాలకు పైగా దేవరయాంజల్, కండ్లకోయ, మునీరాబాద్ గ్రామాల ప్రజలు వినియోగిస్తున్న ఈ రహదారిని పలుమార్లు ప్రభుత్వ సంస్థలు పునరుద్ధరించినప్పటికీ, మళ్లీ మళ్లీ అడ్డంకులు సృష్టించడం చట్టపాలనకు సవాలుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన జిల్లా మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ రికార్డులను ప్రదర్శిస్తూ ఈ వివరాలను వెల్లడించారు.

**మూడు గ్రామాలకు జీవనాడి.. ప్రభుత్వ కార్యాలయాలకు కీలకం:**

కండ్లకోయ ప్రధాన రహదారి నుంచి దేవరయాంజల్ ఆర్ అండ్ బి రోడ్డును కలిపే ఈ 40 అడుగుల రహదారి ద్వారా మూడు గ్రామాలకు చెందిన 200 మందికి పైగా ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని రతన్ రెడ్డి తెలిపారు. పహాణీ, అదంగల్, గ్రామ సర్వే మ్యాపులు, రెవెన్యూ రికార్డులతో పాటు 2022 నాటి ఆధునిక డీజీపీఎస్ సర్వే, ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్‌ఎంబీ)లలో కూడా ఇది 40 అడుగుల ప్రజా రహదారిగా స్పష్టంగా నమోదై ఉందని గుర్తుచేశారు. ఈ మార్గం ద్వారానే టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు ప్రతిపాదిత మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టు సముదాయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, జిల్లా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరుకునే అవకాశం ఉందని, ప్రజా అవసరాలతో పాటు ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు కూడా ఈ రహదారి ఎంతో కీలకమని వివరించారు.

**ఆరు సార్లు పునరుద్ధరణ.. అయినా మళ్లీ ఆక్రమణలు**

గతంలో తుముకుంట, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలు ఈ రహదారిని పలుమార్లు పునరుద్ధరించాయని, ఆ తర్వాత హైడ్రా సైతం రెండు సార్లు చొరవ తీసుకుని ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రతిసారి తిరిగి అడ్డంకులు సృష్టించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మూడు దశాబ్దాలుగా ప్రజా వినియోగంలో ఉన్న రహదారిని అడ్డుకోవడానికి ఎవరికీ ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లేదని, ప్రజా రహదారిపై అడ్డంకులు సృష్టించడం పూర్తిగా చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.

**కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ రికార్డులే సాక్ష్యం:**

ఈ వివాదానికి సంబంధించి మేడ్చల్ కోర్టులో సివిల్ సూట్ కొనసాగుతోందని, 2026 మార్చి 6న వెలువడిన కామన్ ఆర్డర్‌లో న్యాయస్థానం ఈ రహదారి ప్రజా స్వభావాన్ని గుర్తించి వ్యతిరేక పిటిషన్లను తిరస్కరించిందని రతన్ రెడ్డి గుర్తుచేశారు. అలాగే తెలంగాణ హైకోర్టులో కూడా దీనిపై రిట్ పిటిషన్లు, ధిక్కార పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రాంతం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చినందున, రోడ్డు సంరక్షణ మరియు నిర్వహణ బాధ్యత పూర్తిగా సీఎంసీదేనని స్పష్టం చేశారు.

**జిల్లా యంత్రాంగానికి విన్నపం:**

సర్వే నంబర్లు 135, 136లోని పూర్తి 40 అడుగుల రహదారిని కొలతల ప్రకారం శాశ్వతంగా పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సీఎంసీ కమిషనర్ డా. జి. శ్రీజన,యం యం సీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి,హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్‌లను ఆయన కోరారు. ప్రజా రహదారికి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా శాశ్వత సరిహద్దు రాళ్లు, మార్కర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటం వ్యక్తులపై కాదని, కేవలం ప్రజా హక్కుల పరిరక్షణ మరియు చట్టబద్ధమైన రహదారి పునరుద్ధరణ కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులు

**షాద్‌నగర్ నియోజకవర్గం మీడియా టుడే ప్రతినిధి జూన్ 14**

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి ఆధ్వర్యంలో మంజూరు చేయించాడు ఆ గుర్తింపు కార్డులను నేడు శంషాబాద్ లేబర్ అడ్డా దగ్గర ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రాగిరి చేతుల మీదుగా కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతాలు మరియు నర్రా గిరి మాట్లాడుతూ లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఏఐటీయూసీ.భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు కార్మికులకు ఐదు రూపాయలకు మధ్యాహ్న భోజనం పథకాన్ని లేబర్ అడ్డాల దగ్గర అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు గుర్తింపు కార్డులు పొందని ఇతర కార్మికులందరూ వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు గుర్తింపు కార్డుల మంజూరు కోసం ప్రయత్నం చేసిన నర్రగిరి గిలకరాజును అభినందించారు.



## నూతన సబ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి యువ నాయకులు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 14**

ఊరుకొండ పోలీస్ స్టేషన్ కు నూతన సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరించిన రమాదేవిని స్థానిక తెలంగాణ బిజెపి యువ నాయకులు బలగం దివాకర్ గౌడ్ ఘనంగా శాలువా కప్పి పూల బొకే అందించి అభినందనలు తెలిపారు గ్రామంలో శాంతిభద్రతల పరీక్షలకు అక్రమ కార్యకలాపాల నియంత్రణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూస్తారని ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు మహిళలు వృద్ధులు భద్రతకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు కార్యక్రమంలో బిజేవైఎం తెలంగాణ యువ నాయకులు అరవింద్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రుద్ర బ్లడ్ సెంటర్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

### 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు రక్తదాతలుగా తయారవ్వాలి

### - సామాజిక సేవకులు మునీర్ అహ్మద్ షరీఫ్




**మిర్యాలగూడ, జూన్ 14 (మీడియా టుడే):** మిర్యాలగూడ పట్టణంలోని రుద్ర బ్లడ్ సెంటర్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సామాజిక కార్యకర్త, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలను ప్రోత్సహించే విధంగా రుద్ర బ్లడ్ సెంటర్ నిర్వాహకులు ప్రదీప్, గణేష్, మధు ఈ యొక్క చిరు సత్కార కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు రక్తదానంపై అవగాహన ఏర్పరచుకుని రక్తదానం చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న రక్త కొరతను పూరించాలన్నారు. అలాగే ప్రభుత్వం నిరంతర రక్తదాతలను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ, ఫ్రెండ్స్, మేధ ఫౌండేషన్, సేవా, ఫాతిమా సొసైటీ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పై నుండి జారిపడి మెకానిక్ వెంకన్న మృతి



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే జూన్ 14**

గణపురం మండల కేంద్రానికి చెందిన ఎర్రంరాజు వెంకటేశ్వరరాజు తండ్రి లక్ష్మణరాజు వయస్సు 54 సంవత్సరాలు వృత్తి ట్రాక్టర్ మెకానిక్ బట్టురాజు కులానికి చెందిన శుక్రవారం రోజున న నగరంపల్లి అప్పయ్యపల్లి మధ్య నూతనంగా నిర్మించిన రోడ్డుకి వాటర్ క్యూరింగ్ చేస్తూ తను నడుపుతున్న ట్రాక్టర్ పైనుండి కాలుజారి కిందపడగా ఇంజన్ పెద్ద టైర్ పైనుండి ఎక్కడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హనుమకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ ఈ రోజు అనగా ఆదివారం ఉదయం 10:30 గంటలకి మృతిచెందాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై బి అశోక్ పోలీసుల తో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఐఐటీ లో సీటు సాధించిన రాచర్ల అక్షయ్ సందేశ



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే జూన్ 14**

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో గణపురం మండల కేంద్రానికి చెందిన రాచర్ల రామకృష్ణ రాధికా దంపతుల కుమారుడు రాచర్ల అక్షయ్ సందేశ్ అత్యుత్తమ ప్రతిభ కనపరచి ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటు సాధించారు రాచర్ల అక్షయ్ సందేశ్ ఓబిసి కోటాలో 646 ర్యాంక్ సాధించి ఐఐటీ లో సీట్ సాధించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ రాచర్ల అక్షయ్ సందేశ్ ను అభినందించారు.

## అన్నదానం చేయడం అభినందనీయం



**జగిత్యాల మీడియా టుడే -జూన్ 14**

అమావాస్య అన్నపూర్ణ మాత సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం అభినందనీయమని కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని బీట్ బజార్ చౌరస్తా వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనంతుల సతీష్ కుమార్,హరీష్, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మండల్ ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం

**ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్**

**షాద్ నగర్ నియోజకవర్గం ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడుగా రాములు గౌడ్**





**కొత్తూర్ జూన్ 14 (రంగారెడ్డి జిల్లా మీడియా టుడే)**

కొత్తూరు మున్సిపాలిటీలోని పాపిరస్ పోర్ట్ రిసార్ట్ లో నూతన కొత్తూరు మండల ఉపసర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కొత్తూరు మండల ఉపసర్పంచ్ ల కొత్త కార్యవర్గాన్ని ఫరూక్ నగర్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముక్కు పోగుల ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడు మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మీసాల ఆరోగ్యం,ఉపాధ్యక్షుడిగా సున్నాల గణేష్,గౌరవ అధ్యక్షుడిగా గోనెల అండాలు రాజు,షాద్ నగర్ నియోజకవర్గం ఉప సర్పంచ్ల ఫోరం సభ్యుడుగా రాములు గౌడ్,ప్రధాన సలహాదారుడు మామిడి శంతన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా రమావత్ శంకర్ నాయక్, కోశాధికారిగా ఈటమోని వెంకటమ్మ,ప్రచార కార్యదర్శిగా కేతావత్ స్వప్న రామదాసు,కార్యనిర్వాహణ కార్యదర్శి హనుమంతు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గాన్ని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ల హక్కుల సాధనకు నిర్విరామంగా పోరాటం చేస్తానని ఆయన చెప్పారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ఉప సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ,ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-చేపూర్ జెడ్పీహెచ్ఎస్ 1990-91 పదవ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం**

**-35 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి చేరిన పూర్వ విద్యార్థులు - గురువులకు గురుదక్షిణ, విద్యార్థులకు వస్త్రదానం**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 14 :**

ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలోని గురడి రెడ్డి కళ్యాణ మండపంలో చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990–91 విద్యాసంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల విద్యాభ్యాసం పూర్తయి సుమారు 35 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపైకి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 40 మంది వరకు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను, క్లాస్ రూమ్ అల్లర్లను, గురువులు బోధించిన విద్యావిధానాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులంతా ఇన్నేళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మాజీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య, అంజయ్య, రఘోత్తం రెడ్డి తో పాటు ముగ్గురు గంగాధర్ ఉపాధ్యాయులు ఇలా మొత్తం 16 మంది గురువులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. వారికి పూర్వ విద్యార్థులు గురుదక్షిణగా వస్త్రాలు ఇచ్చి, పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా, ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక వినూత్న సాంప్రదాయానికి తెరలేపారు. తోటి విద్యార్థినులను తమ స్వంత ఆడపడుచులుగా భావించి, ఆ బ్యాచ్‌లోని



మహిళలకు వారి భర్తలకు పూర్వ విద్యార్థులు నూతన వస్త్రాలను చీరలను బహూకరించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులైన టి ఎన్ జి ఒ. జిల్లా మాజీ అధ్యక్షుడు, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మీసుగు రాజేశ్వర్, ఉపాధ్యాయుడు తోపారం కిషన్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్ మ్యాన్ గంజి చంద్రశేఖర్, రైల్వే డిపార్ట్మెంట్లో హెల్త్ అసిస్టెంట్ గా పూణేలో విధులు నిర్వహిస్తున్న ఐ శ్రీనివాస్ శంకర్, శ్రీనివాస్, గంగాధర్, నర్సయ్య రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో 30 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మెడికల్ ఆఫీసర్ పోస్టులకు నేడే వాక్-ఇన్ ఇంటర్వ్యూలు**

**ఆరోగ్య మిత్ర పోస్టులకు జూన్ 19 వరకు గడువు: డీఎంహెచ్ఓ డా. సీ. ఉమా గౌరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 14):**

మేడ్చల్–-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన మొత్తం 30 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. సీ. ఉమా గౌరి తెలిపారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-ఏబీహెచ్ఐఎం) కింద 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 26 ఆరోగ్య మిత్ర పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం ఆమె ఒక ప్రకటనలో సూచించారు.

**మెడికల్ ఆఫీసర్ పోస్టులకు నేడే ఇంటర్వ్యూలు:**

బస్తీ దవాఖాన కార్యక్రమం కింద భర్తీ చేయనున్న 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు జూన్ 15న (సోమవారం) ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్ఓ వెల్లడించారు. కీసరలోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, వయోపరిమితి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందని తెలిపారు.

**ఆరోగ్య మిత్ర పోస్టుల అర్హతలు:**

ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్న 26 ఆరోగ్య మిత్ర పోస్టులకు ఏదైనా డిగ్రీతో పాటు డీసీఏ అర్హత కలిగి ఉండాలని డా. సీ. ఉమా గౌరి స్పష్టం చేశారు. అభ్యర్థులకు కనీసం రెండేళ్ల పని అనుభవం ఉండాలని, మేడ్చల్–-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి లేదా హైదరాబాద్ జిల్లాలకు చెందిన వారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని వివరించారు.

**జూన్ 19 వరకు దరఖాస్తుల స్వీకరణ**

ఆరోగ్య మిత్ర పోస్టులకు దరఖాస్తులను జూన్ 15 నుంచి 19 వరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తామని డీఎంహెచ్ఓ తెలిపారు. జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తి వివరాలతో సమర్పించాలన్నారు.అభ్యర్థులు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, "[illegible]" పేరుతో తీసిన రూ. 500 డిమాండ్ డ్రాఫ్ట్ ను జత చేసి, జిల్లా కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో నేరుగా అందజేయాలని ఆమె కోరారు.

# సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పిడిఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం

**-జూన్ 15న పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయండి చేయండి.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ని పి డి ఎస్ యు ముఖ్యుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూన్ 15న ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతు రేవంత్ రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలోని మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభిస్తామని చెప్పి పాఠశాలలో ఉన్నటువంటి టీచర్స్ కొరత వాష్రూమ్స్ సరైన బిల్డింగ్స్ కనీస సమస్యలను ఏమాత్రం మెరుగుపరచకుండా విద్యార్థులు పాఠశాలకు రావడం లేదని నేపంతో ఇప్పుడు 4,000పాఠశాలలకు కుదిపేస్తాం అని చెప్పడం పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టి వేయడం రాష్ట్రంలో తీవ్రమైన విషయం.ఈరోజు ప్రభుత్వాలు విద్యను వేపారంగా మార్చి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలను పెంచి పోషించుకుంటూ విద్య అందాలంటే డబ్బు అనేది ఒక అర్హత డబ్బున్నవారికి విద్యా వస్తుంది అనే సూత్రాన్ని ప్రభుత్వాలు చెబుతున్నట్టుంది.తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి ధనిక పేద అనే వివక్షత లేకుండా ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందించాలని,పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను రేవంత్ సర్కార్ నియంత్రించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సంజయ్ నందకిషోర్ హఫీత్ మహేష్.వ్ పాల్గొన్నారు.

# "సబ్ కమిటీ సిఫారసులు తీసుకువస్తే, మీరు టీ తాగే లోపే మినిట్స్ రాసి క్యాబినెట్ లో ఆమోదిస్తాం " సి ఎం

**-జర్నలిస్టులకు వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇస్తాం**

**- సీఎం రేవంత్ రెడ్డి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** జర్నలిస్టులకు సొసైటీల పేరుతో కాకుండా ఒక్కొక్కరికి వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో శనివారం జర్నలిస్టులతో జరిగిన భేటీలో సీఎం మాట్లాడుతూ, "జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే సంకల్పంతోనే కేబినెట్ సబ్ కమిటీ వేశాం. మీకు ఎలాంటి సమస్య ఉన్నా మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురండి. సబ్ కమిటీ ఒకే చోట కూర్చొని సిఫార్సులు తీసుకువస్తే, మీరు టీ తాగే లోపే మినిట్స్ రాసి కేబినెట్‌లో ఆమోదిస్తాం" అని చెప్పారు. వ్యక్తిగతంగా ఇళ్ల స్థలాలు ఇచ్చే విధానం వల్ల భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు రాకుండా ఉంటాయని సీఎం వివరించారు. "సొసైటీలపై పిటిషన్ వేయడం సాధ్యమే, కానీ ఒక్కొక్కరి పేరు మీద ఇస్తే ఎవరూ పిటిషన్ వేయలేరు. ఒక్కొక్కరి పేరు మీదే వేయాల్సి వస్తుంది. అది ఆచరణ సాధ్యం కాదు. భవిష్యత్తులో ఈ ఇళ్ల స్థలాలపై ఎలాంటి వివాదాలు రాకూడదన్నదే మా ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ నిర్ణయంతో వారి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# రావుల చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, జూన్ 14 (మీడియా టుడే):** మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అవసరమైతే రాత్రి వేళలో కూడా అధికారుల సమక్షంలో యంత్రాలతో పనులు చేయాలని అలాగే స్థానిక ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డ్రైనేజీని దారి మళ్లించి వెంటనే పనులు ప్రారంభించాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాసును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారుపాక నిహారిక , జంబోజు శ్రీమతి, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న ,టి జి ఆర్ సి సలహాదారు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ పాల్గొన్నారు.

# గూడెం బాధితులకు నష్టపరిహారంతో పాటు ఇండ్లు మంజూరు చేస్తాం

**శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**



**కాగజ్ నగర్, జూన్ 14(మీడియా టుడే)**

చింతలమానేపల్లి మండలంలోని గూడెం , బూరుగూడ గ్రామాల్లో రెండు రోజుల క్రితం గాలి వాన భీభత్సానికి ఇండ్లు దెబ్బ తినడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకుని బాధితులను పరామర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులకు నష్టపరిహారం తో పాటుగా కొత్తగా ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామనారు.

# ప్రధానిగా మోడీ విజయవంతంగా 12 సంవత్సరాలు

**స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహణ**

**భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి ఎస్ రాజు..**

**జగిత్యాల మీడియా టుడే- జూన్ 14**



భారత ప్రధానిగా నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం నిర్వహించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి ఎస్ రాజు... జగిత్యాల పట్టణంలోని 22 వార్డులోనీ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల)లో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చెత్తని ఊడ్చి , పిచ్చి మొక్కలు తొలగించి గచ్చు నీ కడిగి తరగతి గదులను శుభ్రపరిచారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పాఠశాలలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని కౌన్సిలర్ అరవ లక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను రక్షించుకునే బాధ్యతలు మన పైనే ఉంది అని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుంది అని ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాయకులు పిలుపునిచ్చారు ప్రధానమంత్రి ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని, ఆ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పరిశుభ్రతను అలవర్చుకుంటే భవిష్యత్తులో సమాజం మరింత ఆరోగ్యవంతంగా, అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సి ఎస్ రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి , చిట్ల గంగాధర్, వేముల దేవరాజు, బొందుకురి శ్రీనివాస్, వీరన్న, కొత్తకొండ బాలన్న ఇల్లెందులో పురుషోత్తం, శ్రీనివాస్, రాజు , గంగారాం తదితరులు పాల్గొన్నారు

# రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**- కారం సుధీర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభం**

**- రక్తదాతలను అభినందించిన ఎమ్మెల్యే.**

**అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు జూన్ 14 (మీడియా టుడే)**



ములకలపల్లి మండలం సీతాయిగూడెం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కారం సుధీర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు అని పేర్కొన్నారు. రక్తదానం మహోన్నతమైన సేవ అని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. సమాజ సేవా దృక్పథంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన కారం సుధీర్‌ను అభినందించిన ఎమ్మెల్యే, శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కారం సుధీర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు

## మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

**కొత్తూర్ జూన్ 14 (మీడియా టుడే ప్రతినిధి)**




మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండా,పలు వీధులలో సుమారు 150 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధులలో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోకుల రాజు,దయ్యాల శ్రీను,కే శ్రీనివాస్,ఎం చందర్ నాయక్,జి కిష్టయ్య,బుచ్చయ్య,అంజయ్య, పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన ఈరవత్రి రాజశేఖర్

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా జూన్ 14**



ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని రాజారాం నగర్ కాలనీలో గల రామభక్త హనుమాన్ ఆలయానికి, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ ఫౌండేషన్ సభ్యులు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాజారాం నగర్ కాలనీలో పురాతనమైన రామభక్త హనుమాన్ ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన కార్యవర్గాన్ని రాజశేఖర్ అభినందించారు. విద్యార్థి దశలో ఈ కాలనీలో ఉండే వారమని కమిటీ సభ్యులతో గుర్తుచేసి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ధార్మిక కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణంలో తమ వంతు ఆర్థిక సహాయాన్ని త్వరలో ప్రకటిస్తానని రాజశేఖర్ తెలిపారు. హైందవ సంస్కృతిని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరు ముందుకొచ్చి తమ వంతుఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, టైలర్ వినోద్, ఆలయ కమిటీ సభ్యులు అశోక్, సురేష్, శంకర్, శివరాం, రామకృష్ణ, రవి, రమణ, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

## అతి భయంకరంగా విద్యుత్ లైన్

**వ్యవసాయం చేయడానికి భయపడుతున్న రైతు**

**పలుమార్లు అధికారుల దృష్టిలో తెచ్చిన చూసి చూడనట్టుగా వేవరిస్తున్న వైఖరి.**

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూన్ 14**



వివరాలకు వెళ్తే కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్వేనెంబర్ 498 గల భూమిలో రైతు భూమిలో విద్యుత్ వైర్లు స్తంభాలు లేక క్రిందికి వచ్చాయి. మనిషి నిలబడితే అందే విధంగా విద్యుత్ లైన్ ఏర్పడింది రైతు వ్యవసాయ చేసుకోవడం విద్యుత్ తో చెలగాటం ఆడుతున్నట్టు కనిపిస్తుంది. రైతు మాట్లాడుతూ గత రెండు లేదా మూడు సంవత్సరాల నుంచి విద్యుత్ లైన్ మార్చమని అధికారులతో చెప్పిన చూసి చూడనట్టుగా విద్యుత్ అధికారులు. వర్షాలు వస్తే వ్యవసాయం ఎలా చేయాలని భయాందోళన గురవుతున్న రైతు. గాలి దుమారాలు వస్తే విద్యుత్ తీగలు తెగి మీద పడే అవకాశం ఉందని రైతు ఆరోపిస్తున్నారు కనుక ఇప్పటికైనా స్పందించి వర్షాలు పడక ముందే స్తంభాలు వేస్తే ఎలాంటి ఇబ్బంది లేదని ఆరోపిస్తున్నారు. కనుక విద్యుత్ సంబంధించిన అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించాలని రైతు కోరాడు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనం ప్రతి దేశ పౌరుడు తెలుసుకోవాలి

**జర్నలిస్ట్ - మల్యాల సతీష్ కుమార్ - స్మరణతో పాటుగా ఆచరణలో కూడా ముందుండాలి**

**బడుగు బలహీన వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు**



**జగిత్యాల మీడియా టుడే- జూన్ 14**

జగి త్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వ ర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మల్యాల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ..దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని,భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని, మూక్ నాయక్, జనతా,బహిష్కృత భారత్ వంటి పత్రికలతో పీడిత ప్రజల సమస్యలపై ప్రశ్నించారని, రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలు తెలుసుకోవాలని, ఈ రోజుల్లో కూడా కుల వివక్ష చూపించే కొందరు మూర్ఖులు ఉన్నారని వారు అంబేద్కర్ గొప్పతనం తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. అంబేద్కర్ త్యాగాలు, రాజ్యాంగ రూపాకల్పనలో అంబేద్కర్ పాత్ర చారిత్రాత్మకమని ,సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందాలని, బహుజనులు రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకుంటూ సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి సమాజాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూసమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు, మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి సంపత్ కుమార్, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, బొల్లం ప్రభాకర్, రుద్ర మనోహర్, సుంకరిపల్లి అశోక్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, దమ్మ నర్సయ్య,న్యాయవాది రాగం రమేష్, దాసరి శ్రీనివాస్, దాసరి హరి,దాసరి రమేష్, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో డాఫోడిల్స్ పాఠశాలకు విశిష్ట గుర్తింపు

**గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చైర్మన్ చింతల నరేందర్**

**విద్యలో అగ్రస్థానం... సేవలోనూ రాష్ట్ర స్థాయి ప్రశంసలు**

**వరంగల్ జిల్లా బ్యూరో, జూన్ 14, మీడియా టుడే.**

విద్యా రంగంలో ప్రతిభ కనబరుస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విశేష సేవలు అందిస్తున్న నర్సంపేట డాఫోడిల్స్ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డుల్లో "విశిష్ట సేవలు" విభాగంలో డాఫోడిల్స్ పాఠశాల ఎంపికైంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ప్రశంసా పత్రం మరియు అవార్డును స్వీకరించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. రక్తదానంపై విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతలను సమన్వయం చేయడం, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు డాఫోడిల్స్ పాఠశాలకు ఈ గౌరవం లభించింది. విద్యార్థుల్లో మానవతా విలువలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శు



క్లా మాట్లాడుతూ, "రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ. విద్యాసంస్థలు కేవలం విద్యను అందించే కేంద్రాలుగానే కాకుండా సామాజిక చైతన్యానికి వేదికలుగా మారాలి. యువతలో సేవాభావం పెంపొందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలి" అని పేర్కొన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ, "మా లక్ష్యం కేవలం విద్యను అందించడం మాత్రమే కాదు. సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడమే మా ప్రధాన ధ్యేయం. విద్యార్థుల్లో సేవా దృక్పథం, మానవతా విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం" అని తెలిపారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో నర్సంపేట ప్రాంతంలో అగ్రస్థానంలో నిలిచిన డాఫోడిల్స్ పాఠశాల, ఇప్పుడు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందడం ద్వారా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. విద్యలో ప్రతిభ -- సేవలో నిబద్ధత అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న డాఫోడిల్స్ పాఠశాల నర్సంపేట ప్రాంతానికే కాకుండా మొత్తం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని పలువురు విద్యావేత్తలు, సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం ఎమ్మెల్యే జీఎస్సార్





**భూపాలపల్లి టౌన్, ఇడియట్ టుడే జూన్ 14**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఐటీ మాస్టర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రక్తదానం అత్యున్నతమైన మానవతా సేవ అని అన్నారు .అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులు,గర్భిణీలు ఇతర రోగులకు రక్తం ఎంతో అవసరమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని,నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం ద్వారా సమాజానికి అమూల్యమైన సేవ చేసిన వారవుతారని తెలిపారు. యువత సామాజిక బాధ్యతతో రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని మానవత్వాన్ని చాటాలని సూచించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీని ఏర్పాటు చేశామని ఆరు నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్ల అందజేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు వేముల శంకర్ ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ,స్థానిక ప్రజాప్రతినిధులు,ఐటీ మాస్టర్ సభ్యులు, యువకులు,రక్తదాతలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

**ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా 29వ సారి రక్తదానం చేసిన**

**ఎర్రబోయిన రాజశేఖర్ - యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి : డాక్టర్ ప్రియాంక**

**వరంగల్ జిల్లా బ్యూరో, జూన్ 14, మీడియా టుడే.**



మీరు చేసే రక్తదానం మరొకరి జీవితాన్ని కాపాడే ప్రాణదానం వంటిదని, 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట జిల్లా ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఎర్రబోయిన రాజశేఖర్ తన 29వ రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సలు మరియు ఇతర చికిత్సలు పొందుతున్న రోగుల ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేయవచ్చని సూచించారు. నంతరం ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్త నిల్వలు తగ్గిపోతున్న నేపథ్యంలో యువత ఎక్కువ సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. తాము చేసే చిన్న సహాయం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించగలదని చెప్పారు. రక్తదానం చేయడం ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి తంగెళ్ల రవికాంత్, వానరాసి శ్రీనివాస్ కూడా రక్తదానం చేశారు. కార్యక్రమానికి కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఆజాద్ యూత్ క్లబ్ ప్రతినిధులు అబోతు రాజు, పాక ప్రవీణ్, వెంకటాచారి, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ శ్రీనివాస్, టెక్నీషియన్లు వీరన్న, శోభా తదితరులు హాజరై రక్తదాతలను అభినందించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొం దించడంతో పాటు యువతలో సేవాభావాన్ని మరింత ప్రోత్సహించింది.

## కొయిల్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పిట్ల శేఖర్ ఎంపిక

మహబూబ్‌నగర్. జూన్14(మీడియా టుడే):-



మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పిట్ల శేఖర్ ఎంపికైనట్లు వారు తెలిపారు. పార్టీ తమపై నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మండల కేంద్రంలోని పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి అభివృద్ధి వైపు నడిపించే విధంగా తన భుజాలపై పెట్టిన బాధ్యతను సవినయంతో పనిచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. పిట్లా శేఖర్ ఎంపిక కావడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బండోనిగూడ గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భారీ విరాళం

**ధ్వజస్తంభం, విగ్రహాల ఏర్పాటుకు రూ.3.50 లక్షల సహాయం**



షాద్‌నగర్ నియోజకవర్గం మీడియా టుడే ప్రతినిధి జూన్14

నందిగామ మండలం బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి విశేష సహకారం అందించారు. దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు మరియు విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం సుమారు రూ. 3.50 లక్షలు వెచ్చించి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ధ్వజస్తంభం, విగ్రహాలు ఏర్పాటు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న గుంటి మల్లన్న స్వామి దేవాలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను, బండ రవి, బండ నర్సిమ, బండ కుమార్, జక్కం శ్రీశైలం, జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

## ఎంఆర్‌పిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాని విజయవంతం చేయాలి

**ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ**

**టేకుమట్ల మండల ఇంచార్జి మంద తిరుపతి మాదిగ**

భూపాలపల్లి / టేకుమట్ల మీడియా టుడే జూన్ 14



టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జూన్15 రోజున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ టేకుమట్ల మండల ఇంచార్జ్ మంద తిరుపతి మాదిగ టేకుమట్లకు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నారు కావున టేకుమట్ల మండలంలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు సోమవారం సమయం 10:30 వరకు ఎమ్మార్పీఎస్ నాయకులంతా మండలానికి చేరుకోవాలని కోరడం జరుగుతుంది పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల అనుసారం గో టు విలేజ్ జండా గద్దెల నిర్మాణం మరియు జెండా ఆవిష్కరణ పలు అంశాలపై దిశా నిర్దేశం చేయుటకు విచ్చేస్తున్న రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ టేకుమట్ల మండల ఇన్చార్జ్ మంద తిరుపతి మాదిగ టేకుమట్ల మండలంలో ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ అనుబంధం సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం

## కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 14:**
భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆదివారం రోజున సింగరేణి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన భూపాలపల్లి డివిజన్ లో సుమారు 60 మంది అభ్యర్థులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కలిసి శాలువా భోకెలతో ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అభ్యర్థులుమాట్లాడుతూ,కారుణ్య నియామకాల ప్రక్రియలో తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వంతో మాట్లాడి తమకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.తమ పక్షాన బలంగా నిలిచి ఉద్యోగాల సాధనకు తోడ్పడినందుకు ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేశారు. అనంతరం ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ,విధుల్లో నిబద్ధతతో పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

# మోడీ 12 ఏళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఉజ్వల, సడక్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో దేశాభివృద్ధి**

**- రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి : ఉదయ్ ప్రతాప్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు , జూన్ 14 (మీడియాటుడే**
గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సాధించిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ప్రతాప్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రామలింగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగిందని, అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని పేర్కొన్నారు.ఉజ్వల యోజన, ప్రధానమంత్రి సడక్ యోజన, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. భద్రాచలం రోడ్--సత్తుపల్లి రైల్వే లైన్ పనులను పూర్తి చేసిన ఘనత కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని చెప్పారు.జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.98 కోట్లు మంజూరు చేయడం ప్రధాని మోడీ చొరవ వల్లే సాధ్యమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, రాష్ట్రంలో బీజేపీ అధికారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, భోగి కృష్ణ, పుణ్యం బిక్షపతి, తుంపూరి శివ, పుణ్యా నాయక్, ఎస్ఐఆర్ కన్వీనర్ మోహనకృష్ణ, మీడియా కన్వీనర్ రామారావు, జిల్లా కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్, మహిళా నాయకురాళ్లు సముద్రాల గాయత్రి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 35 ఏళ్ల తర్వాత కలిసిన పాత మిత్రులు

**భావోద్వేగాల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**గురువుల సమక్షంలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ**

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూన్ 14**
చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 35 ఏళ్ల తర్వాత ఒకేచోట చేరిన పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఆనాటి గురువులు మాట్లాడుతూ తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలకు ఈ పాఠశాల, గురువుల బోధనలే బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు.



భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పగారి నరసింహా రెడ్డి, రిటైర్డ్ టీచర్ మోహన్ , జగ్గారి వెంకట్ రెడ్డి, లంబ నరసింహారెడ్డి, వెంకట్రామ్ రెడ్డి , అటెండర్ బోజ్జన్న, పూర్వ విద్యార్థులు ప్రకాష్ శెట్టి, జగ్గారి శ్రీనాథ్ రెడ్డి, కృపాకర్ గౌడ్, మోహన్ రావు, మహేష్ రావు, మంగలి రాధాకృష్ణ, బీముడు, వర్ధ రెడ్డి, వున్నా రెడ్డి, డి నాగశేషులు, కే స్వాములయ్య, గడ్డం నరహరి, జి నరసింహ, లక్ష్మణ్,శేఖర్ నాయుడు, ఎండి కరీం, పర్వీద్, పాండు, రామచంద్రయ్య, జి మధు, మంజులత, కృష్ణవేణి,జ్యోతి, దీపిక, గణమ్మ, ఎండి సాదిత,యశోద,లక్ష్మీదేవమ్మ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల ఓటు హక్కు కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం

**ఓటరు జాబితాలో అక్రమాలకు తావివ్వొద్దు**

**- ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సంవత్**



**నారాయణఖేడ్, జూన్ 14:**
అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సంవత్ పేర్కొన్నారు.ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని జీవన్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై బూత్ స్థాయి ఏజెంట్లు, కాంగ్రెస్ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని సూచించారు. వలసలు, మరణాలు, చిరునామా మార్పులు వంటి అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించి ధ్రువీకరించాలని బూత్ స్థాయి ఏజెంట్లకు సూచించారు.అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల ఓటు హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ శ్రేణులు ముందుండాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు జరిగినా వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన బుక్‌లెట్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఫయీమ్, టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా మరణించిన కుటుంబాలకు యాభై కిలోల బియ్యం అందించి పరామర్శించిన బేంద్రం తిరుపతి రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 14 :**



ఇల్లంతకుంట మండల జవాహారిపేట, గాలిపెల్లి , తాల్లళ్ళపల్లె గ్రామాలలో ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన బెంద్రం.తిరుపతి రెడ్డి రేపాకా-తాల్లళ్ళ పల్లి గ్రామంలో గన్నెరువరం.ఎంకవ్వ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి, గాలిపెల్లి గ్రామంలో దున్నపోతుల.రాములు ఆకస్మికంగా చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యం అందించి, జవహరిపేట గ్రామంలో జెట్టి.లచ్చినర్సవ్వ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 కిలోల బియ్యం బస్తాలు బీ టీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి అందించారు ( బి టీ ఆర్) ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. పెద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అపదోచ్చిన మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సహాయలు చేస్తూనే ఉంటామన్నారు, ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవాప్రాతినిధులు కేతిరెడ్డీ. గజేందర్ రెడ్డి, జెట్టి.మల్లేశం కేశవేణి.భూమేష్, కామల్ల.ఎల్లెష్, బోల్లం.రాంసాగర్, అంతగిరి.అనిల్ రొండ్ల.మధుసూదన్ రెడ్డి, కొట్టేపెల్లి.చందు, నూనె.శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ పాషా, జనగం అంజి, దొంతుళ్ళ.ఎల్లవ్వ, దొంతుల్ల.వెంకటి, దొంతుల.శ్రీను, దొంతుల.కళ తదితరులు పాల్గొన్నారు

## భైంసా లో బుద్ధ వందన కార్యక్రమం



**భైంసా జూన్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :**
భైంసా పట్టణంలో నర్సింహ నగర్ లోని ఉన్న బుద్ధ విహార్ లోని విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించారు,ముందుగా విహార్ టీం సభ్యులు కలసి బుద్ధ మూర్తికి అంబేద్కర్ రమాబాయి చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి పువ్వులు వేసి బుద్ధ వందనాలు చేశారు,అనంతరం బౌద్ధ చార్య పాండురంగ్ జాదవ్ మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాసాధనకు కృషి చేయాలని అన్నారు.ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ ప్రతి రోజు బుద్ధ వందన చేయాలని కోరారు.బుద్ధ వందనాలు చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటూ మనిషి ఆరోగ్యంగా ఉంటూ కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవిస్తారని పేర్కున్నారు.

## విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 14 :**
ఇందూరు గాండ్ల సంఘం ప్రతిభ పురస్కార కార్యక్రమంలో హార్బర్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఇందూర్ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని హర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గాండ్ల పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని తెలిపారు. అయితే స్థల ప్రభావంతో ఇందూరులో ఇబ్బందులు ఎదురయ్యాయని, దీంతో తాను సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం ధన్ పాల్ లక్ష్మి బాయ్ విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా వంద మంది పేద విద్యార్థులకు విద్యను అందజేస్తున్నారని అన్నారు. అలాగే గాండ్ల సంఘం పేద విద్యార్థులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి రమేష్. కార్పొరేటర్లు ప్రసన్న సత్యపాల్, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ఎర్రం సుధీర్, మనోహర్, బిజెపి నాయకులు గిరిబాబు, నూనె వేణు, గాండ్ల పట్టణ సంఘం అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి మోహన్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వాలేగాం గ్రామం విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి'

**భైంసా జూన్ 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాసాధనకు కృషి చేయాలని భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై సుప్రియ అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనారోగ్య సమస్య లు ఆర్థిక సామాజిక దుష్పరిణామాలపై పోలీస్ శాఖ తరపున నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.విద్యార్థులు ఎలాంటి నేరాలకు వ్యసనాలను లోను కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఒకసారి కేసు అయితే భవిష్యత్‌లో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఒక ఆశతో పిల్లల్ని చదిస్తుంటారని వాళ్ల ఆశను నిలబెట్టే బాధ్యత విద్యార్థుల మీద ఉందన్నారు. ఇప్పుడంతా సెల్ ఫోన్స్ చూడడంలోనే గడిపేస్తున్నారని దాని వల్ల ఆయుష్షు తగ్గి కనుచూపు మందగిస్తుందనే విషయం తెలుసుకోవాలన్నారు..

## కుంభిలో విఓ బిల్డింగ్ స్లాబ్ కు పూజ చేసిన సర్పంచ్ విజయ్

**భైంసా జూన్14 మీడియా టుడే జిల్లా ప్రతినిది**



భైంసా మండలం కుంభి గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన గ్రామ సమైక్య భవన నిర్మాణానికి ఆదివారం గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ ఉప సర్పంచ్ చేతులు మీదుగా స్లాబ్ కు పూజ చేసి అనంతరం కాంట్రాక్ట్ దారుడు స్లాబ్ వేశారు,సర్పంచ్ హల్దే విజయ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ మండలం అధికారులు సాయంతో గ్రామ సమైక్య భవన నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డివైడర్ ఎక్కిన ఆర్టీసీ బస్సు.. తప్పిన పెను ప్రమాదం

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 14**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పెల్లి మండలం వెంకట్రావుపల్లె ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు డివైడర్ ఎక్కడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రయాణికులు ఆరోపించారు.బస్సు ఒక్కసారిగా డివైడర్ ఎక్కడంతో అందులో ఉన్న ప్రయాణికులు ఉలిక్కిపడి భయానికి గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే ఈ ఘటనతో ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన బస్సు డ్రైవర్‌పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని ప్రయాణికులు కోరారు

# నేడే పాఠశాలల ప్రారంభం- మెరుగైన విద్య కోసం తల్లిదండ్రుల వరుగులు

### ప్రభుత్వ పాఠశాలలా? ప్రైవేట్ పాఠశాలలా- విద్య నాణ్యతకు పాఠశాలే ప్రమాణమా

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 14**
వేసవి సెలవులు ముగియడంతో నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్నాయి. కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా సిద్ధమవుతున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్ తదితర సామగ్రి కొనుగోలుతో పట్టణాలు, గ్రామాల్లో సందడి నెలకొంది.కోటి ఆశలతో తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే సంకల్పంతో తల్లిదండ్రులు పాఠశాలల ఎంపికలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం పోటీ నెలకొనగా, లక్షల్లో ఫీజులుచెల్లించడానికైనా వెనుకాడడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులు సహా అనేక మంది తమ పిల్లలను పేరున్న ప్రైవేట్‌విద్యాసంస్థల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.అయితే మరోవైపు ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో అడ్మిషన్లు నమోదవడం లేదని విద్యావర్గాలు పేర్కొంటున్నాయి.విద్యా రంగంలో తరచూ చర్చకు వచ్చే అంశం ఇదే. ప్రభుత్వ పాఠశాలలు ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్న సందర్భాలుఉన్నాయి. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ప్రభుత్వ పర్యవేక్షణ ప్రభుత్వ పాఠశాలలకు బలంగానిలుస్తున్నాయి.మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు ఇంగ్లీష్ మాధ్యమం, క్రమశిక్షణ, ప్రత్యేక శిక్షణ, పోటీ పరీక్షలపై దృష్టి, సాంకేతిక విద్య వంటి అంశాలతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. అయితే అధిక ఫీజులు మధ్యతరగతి, పేద కుటుంబాలపై భారంగామారుతున్నాయి. విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం విద్యార్థి కృషి, ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి వచ్చినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయి. ప్రభుత్వమైనా, ప్రైవేట్ అయినా నాణ్యమైన విద్య అందించడం లక్ష్యంగా ఉండాలని వారు సూచిస్తున్నారు."పాఠశాల పేరు కాదు... విద్యార్థి నేర్చుకునే జ్ఞానమే భవిష్యత్తును నిర్ణయిస్తుంది" అని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# యువకుడిపై కత్తితో దాడి చేసిన దుండవులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 14 :**
ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది యువకుడిపై కొందరు మారణ ఆయుధాలతో దాడి చేసిన ఘటన స్థానికంగా భయాందోళనకు గురిచేసింది. నందిపేట్ గ్రామం రాజ్ నగర్ కు చెందిన పెయింటర్ షేక్ నయీమ్ 30 సం: యువకుడిపై ఆదివారం కత్తులు, ఇనుప రాడ్లతో ముకుముడిగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో బాధితుడి తల, చేతులు, కడుపులో తీవ్ర గాయాలయ్యాయి రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రునికి కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ అత్యవసర చికిత్స చేస్తున్నారు. బాధితుడి వదిన వసీమ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు షేక్ తారీఫ్, తాహెర్, సాజిత్, షాహిద్, గాలిబ్, లపై ఎఫ్ ఆర్ ఐ నమోదు చేసినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. పాత కక్షలు నేపథ్యంలోనే ప్రతీకారంతో ఈ దాడికి పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. దాడికి దారి తీసిన అసలు కారణాలు ఇతర పూర్తి వివరాలు పోలీసు లోతైన దర్యాప్తులో తెలియాల్సి ఉంది. నిందితులపై చట్టపురమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వినయ్ తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు అరికట్టాలి.

**నాగార్జునసాగర్- నల్లగొండ జిల్లా మీడియా టు డే**
బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ తేదీ 14-06-2026 ఆదివారం వారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగార్జున సాగర్ బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి షేక్ అబ్దుల్ షోయల్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా రావులపాటి రవి శంకర్ గారు హాజరై నియోజక వర్గంలో ప్రైవేటు పాఠశాలల్లో యజమాన్యం విద్యార్థుల ఫీజులు,బుక్స్ నోట్ బుక్స్,యూనిఫామ్ పై అధిక అక్రమ ఫీజులు వసూలు చేసి విద్యను వ్యాపార సంస్థగా మార్చి పేద విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారం మోపి పేదలకు విద్య ను దూరం చేసే కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు.దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యా శాఖ అధికారులు అధిక ఫీజుల వసూళ్ల చేస్తున్న ప్రైవేట్ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలి అని లేని యడల నియోజక వర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రకటనలో తెలిపారు.ఈ క్రమంలో జిల్లా నాయకులు బాసిపక శివ,బొల్లంపల్లి శంకర్ భౌధ్, నియోజక వర్గ నాయకులు జిల్లా చిన్న శేఖర్,కలకండ ప్రభాకర్, లింగాల సైదులు,కందుల సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రక్త దానం చేసిన వైద్య విద్యార్ధి

**రాయికల్-మీడియా టుడే-జూన్ 14:**



రాయికల్ పట్టణానికి చెందిన వైద్య విద్యార్థి కన్నవేణి రిషిత్ రెడ్డి ఎంబిబిఎస్ 3వ సంవత్సరం సిద్ధిపేటలో చదువుతున్నాడు. అందరికీ ఆదర్శంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నెలవెల్లి బ్లడ్ బ్యాంక్ జగిత్యాలలో రక్తాన్ని దానం చేశాడు. ఈ సందర్భంగా రిషిత్ రెడ్డి మాట్లాడుతూ....ఒక వైద్య విద్యార్థిగా రక్తం కొరత వల్ల రోగులు పడే ఇబ్బందులను నేను నిత్యం గమనిస్తూ ఉంటాను. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. యువత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకొని, క్రమం తప్పకుండా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## శ్రీసాయి పాల ఉత్పత్తి దారుల సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక



**ఆలేరు నియోజకవర్గం, జూన్14(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం రోజు శ్రీ సాయి పాల ఉత్పత్తి దారుల సంఘం నూతన పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టరులు నిమ్మల సారయ్య, యిక్కిరి శ్రీహరి,మారు జోడు కుమార్,లింగాల మణెమ్మ, జలాపు మల్లరెడ్డిలు అందరు కలిసి ఏకగ్రీవంగా యిక్కిరి కిష్టయ్యను చైర్మెన్ గా ఎన్నుకున్నారు.అనంతరం చైర్మన్ గా ఎన్నికైన కిష్టయ్య మాట్లాడుతూ పాడి రైతుల పట్ల పాల ఉత్పత్తి కోసం కృషి చేస్తాను అని అన్నారు.ఎల్లప్పుడూ పాడి రైతులకు అండగా నిలబడి పాల ఉత్పత్తి దారుల సంఘంను ముందుకు తీసుకుపోతాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఇక్కిరి నరసింహులు, బండి సబిత, కళ్లేపు నరసింహులు, మారుజోడు చంద్రయ్య,జలపు సురేందర్,యిక్కిరి సంపత్,బండి వంశీ,జూకంటి స్వామి,యిక్కిరి మధు,తదితరులు పాల్గొన్నారు.


## గణపవరంలో స్వేరోస్ రూపాంతర్ కార్యక్రమం

**కోదాడ, జూన్ 14 (మీడియా టుడే)-**



మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన స్వేరోస్ సభ్యుడు బల్గూరి గణేష్ జ్ఞాపకంగా స్వేరోస్ రూపాంతర్ అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ స్వేరోలకు మరణం ఉండదని వారు మరణించిన తర్వాత కూడా వారి అంతర శక్తి వివిధ రూపాలలో ఈ చుట్టూనే ఉంటుందని స్వేరోలు నమ్ముతారని, మరణించిన వారి కుటుంబ సభ్యులను మరింత ఆర్థిక కష్టాల్లోకి నెట్టేలా మాంసం మందులతో అధిక ఖర్చులకు గురవడం ద్వారా ఆర్థికంగా చితికి పోతారని, అలాకాకుండా స్వేరోలు కేవలం పండ్లు, మజ్జిగ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మరణించిన వారి గుర్తుగా ఒక మొక్కను నాటి అది వారి రూపముగా (రూపాంతర్) గుర్తించి దానిని పెంచి పోషించడం ద్వారా వారు మనతోనే ఉంటారని భావనను కలిగి ఉంటారని, అలాగే వారి జ్ఞానం పుస్తకాల రూపంలో ఉంచి వాటిని పంచడం ద్వారా వారి జ్ఞానాన్ని అందరికీ పంచినట్లు అవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య, రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య, రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్, స్వేరోకోర్ బాబు నాయక్, చెడపంగు రవి, వీరస్వామి, ఏసుబాబు, నాగార్జున, నిర్మల, జ్యోతి రాణి, రాకేష్, స్వేరో సభ్యులు గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు..

## సారీ ఫంక్షన్ లో పాల్గొన్న బిజెపి నాయకులు



**ఆలేరు నియోజకవర్గం, జూన్14 (మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామం ఆదివారం రోజున బిజెపి సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య మనవరాలి సారీ ఫంక్షన్ లో భారతీయ జనతా మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ ముదిరాజ్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రాయికల్ మీడియా టుడే-జూన్ 14:**
రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో ఆదివారం ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న నాటి మిత్రులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాలలో గడిపిన మధుర క్షణాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. పూర్వ విద్యార్థులు కూడా తమ ప్రస్తుత జీవన ప్రయాణం,ఉద్యోగాలు, సాధించిన విజయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగు వెంకటేశ్వర్లు, పొన్నం రమేష్, అనంత గిరిధర్, శేషాచలపతి గంగాధర్, ఉమారాణి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 14**



మెదక్ పట్టణ వాసుల ఆరాధ్య దైవం. శ్రీ మాత నల్ల పోచమ్మ దేవాలయం కు పట్టణవాసులు ఘనంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం రోజు మృగశిర కార్తిని పురస్కరించుకొని ఉదయం నుండి మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం నైవేద్యం సమర్పిచి ప్రత్యేక పూజలు చేపట్టారు.ప్రత్యేక అలంకరణతో వెలిసిన శ్రీ మాత నల్ల పోచమ్మకు సాయంత్రం వేళ ఘనంగా బండ్ల ఊరేగింపు వైభవముగా. నిర్వహించారు .పట్టణంలోని పిట్లం బేస్ నవపేట్, మార్కెట్ , కొల్లిగడ్డ, శాంతినగర్, నరసిఖేడ్, తదితర వార్డుల నుండి బండ్లను ఊరేగించారు అమ్మవారి ఎడ్లబండ్ల కార్యక్రమాన్నీ తిలకించ డానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు ఈ ఊరేగింపు కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు లింగారెడ్డి గారి లింగారెడ్డి ,మల్లారెడ్డి , రాంరెడ్డి,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు, మెదక్ పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు(ఎం)కురుమ సంఘానికి కీ శే కోరే రోషయ్య జ్ఞాపకార్థంగా 50 కుర్చీలు 1టేబుల్ అందచేత

**అల్లుడు గవ్వల ఐలయ్య, మనవడు గవ్వల మల్లేష్ లు**

**26వేల విలువ కలిగిన సామాగ్రిని అందించిన దాతలకు**

**కురుమ సంఘం భవనంలో సన్మానం**

**ఆలేరు నియోజకవర్గం, జూన్14 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఒగ్గు కళా కారుడు మంచికి మానవత్వానికి మారు పేరైన కీ శే కోరే రోశయ్య జ్ఞాపకార్థంగా వారి అల్లుడు గవ్వల ఐలయ్య మరియు మనవడు గవ్వల మల్లేష్ లు కురుమ సంఘము భవనంలో సమావేశం జరిగినప్పుడు సభ్యులు అందరూ కింద కూర్చోవడం గమనించిన యువకుడు గవ్వల మల్లేష్ ఆలోచించి అందరం సమాజంలో సమానంగా బావించి మనకు కూడా సమాజంలో ఒక గుర్తింపు ఉండాలనే ఆలోచనతో 26 వేల రూపాయల విలువ కలిగిన 50 కుర్చీలు,ఒక టేబుల్ను సంఘానికి విరాళంగా ఇవ్వడం జరిగింది. దాతలను కురుమ సంఘము అధ్యక్షుడు కోరే లక్ష్మణ్ కురుమ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అధ్యక్షులు కోరె బిక్షపతి, మరియు మాజీ సర్పంచ్ జన్నాయి కోడే నగేష్,మాజీ అధ్యక్షులు కోరే బీరయ్య,మజ్జిగ రాంబాబు,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఉపాధ్యక్షులు కోరే బీరప్ప,ప్రధాన కార్యదర్శి మజ్జిగ అశోక్,మజ్జిగ మల్లయ్య,కోరె యాదగిరి,జక్కుల కరుణాకర్,కోరె శ్రీశైలం,కోరె యాదయ్య,కోరే మల్లేష్,మజ్జిగ రవీందర్,కోరె అశోక్,సుల్తాన్ పురుషోత్తం,మొటిక వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో ఘనంగా TRS జండా ఆవిష్కరణ

**కౌడిపల్లి జూన్ 14( మీడియా టుడే)**




తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు ఇంచార్జ్ చంద్రశేఖర్,ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ కుమార్, నేతృత్వంలో అపర్ణ కౌడిపల్లి మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ ఎదుట ఆదివారం టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కవితక్క ఆదేశాల మేరకు మెదక్ జిల్లా ప్రతి నియోజక వర్గాలలో జెండా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ వ్వడంతో టిఆర్ఎస్ కార్యకర్తలు రాష్ట్రనా యకులు జిల్లా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా మున్సిపాలిటీలలో మండల కేంద్రాలలో గ్రామాలలో మునుముందు మరిన్ని జండా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. పాంచజన్య సూత్రాలను కవితక్క నిర్ణయిం చడంతో రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం, సామాజిక తెలంగాణ, నిరుద్యోగత, రైతు సంక్షేమ, వంటి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జ్ లలిత, ఐటీ వింగ్స్ స్రవంతి, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్,నందు, బట్టు అజయ్, నాయకులు రాజేశ్వరి, నందకిషోర్, రమేష్, అల్లకల్ రమేష్, పవన్ చందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోదాడలో బీఆర్ఎస్ పార్టీని బలోపితం చెయ్యాలి



**కోదాడ, జూన్ 14 (మీడియా టుడే)-:**
కోదాడ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహిం చిన విస్తృత స్థాయి సమావేశం ఉత్సాహ భరితంగా జరిగిం ది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డు స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పార్టీ తరఫున పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అలాగే తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్ పార్టీ ఎల్లప్పుడూ బహుజనుల అభ్యున్నతి, సామాజిక న్యాయం, యువత అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరించి, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ముఖ్యంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి కార్యకర్త కనీసం తన పరిధిలో ఎక్కువ మందిని పార్టీ సభ్యులుగా నమోదు చేయించి పార్టీ బలాన్ని పెంచాలని నాయకులు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ద్వారా యువత, మహిళలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పార్టీతో అనుసంధానం కావాలని కోరారు. అదేవిధంగా గ్రామ కమిటీల ఏర్పాటు, బూత్ స్థాయి బలోపేతం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, మరియు రాబోయే ఎన్నికల వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ఐక్యతతో, క్రమశిక్షణతో పనిచేస్తే కోదాడ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ మరింత బలపడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పిన విజయసింహా రెడ్డి ,పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు,మాజీ ఎంపీపీ లు, పట్టణ కౌన్సిలర్లు మరియు నాయకులు , పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ,దక్షిణాదిలో కాంగ్రెస్ జైత్రయాత్రకు నాంది

**దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు కొత్త ఊపు తెచ్చే నాయకుడు డీకే**

**బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టలి - టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 14**
నూతన ముఖ్యమంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డికర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుంటూ కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తినిస్తున్న ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ జైత్రయాత్రకు నాంది పలుకుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కర్ణాటక సీఎం గా బాధ్యతలు చేపట్టిన డీకే శివ కుమార్ ను ఆదివారం బెంగుళూరు లో డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్‌కు పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో డీకే శివకుమార్ పాత్ర కీలకమన్నారు.కాంగ్రెస్ పార్టీకి సంక్షోభ సమయంలో అండగా నిలిచి, కర్ణాటకలో పార్టీని విజయపథంలో నడిపించిన డీకే శివకుమార్ నాయకత్వం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులకు స్ఫూర్తిగా నిలుస్తోందని డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసే నాయకత్వమే కాంగ్రెస్ బలమని ఆయన అభిప్రాయపడ్డారు.బీజేపీ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు.దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సమస్యలు, ప్రజాస్వామ్య వ్యవస్థల బలహీనత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ- కర్ణాటక కాంగ్రెస్ సమన్వ యానికి ప్రాధాన్యమివ్వాలన్నారు దక్షిణ భారత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై సీఎం తో చర్చించినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సీఎం డీకే శివకుమార్ నాయకత్వంలో కర్ణాటకలో కాంగ్రెస్ సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దేశ రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించే వ్యూహాలు, బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.



# ఆలేరు మొదటి వార్డులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ,ఎమ్మెసేఫ్ కమిటీలు ఎన్నిక

**మొదటి వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ లకు సన్మానం**

**విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి**

**అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి**

**జులై 7న మాదిగల (ఎమ్మార్పీఎస్)జెండా పండుగను విజయవంతం చేయాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**ఆలేరు నియోజకవర్గం,జూన్14 (మీడియా టుడే):**
తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటు తనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం,నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం మెదటి వార్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల చైతన్య సమావేశం పుల్లూరి రవి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డులో నూతన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ,ఎమ్మెస్సేఫ్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఇటీవల ఆలేరు మున్సిపాలిటీ మొదటి వార్డు జనరల్ స్థానంలో గెలుపొందిన కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ లను ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు రాజీలేని పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు . ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగించుకొని ప్రాథమిక విద్యా,మాధ్యమిక విద్య,ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార , రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని,అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ



నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జులై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు మాదిగ,పాకాల హరీష్ మాదిగ, పుల్లూరి రవి మాదిగ,వి ఎచ్ పియస్ మండల అధ్యక్షులు జాలపు సిద్దా రెడ్డి,బిచ్చల రాము మాదిగ, పాకాల ఉపేందర్ మాదిగ,దండెం సాయిబాబా మాదిగ,బిచ్చల లక్ష్మణ్ మాదిగ,ముక్క స్వామి మాదిగ,పాకాల శివగణేష్ మాదిగ, బిచ్చల యస్వంత్ మాదిగ,పుల్లూరి మనోజ్ మాదిగ,రొడ్డ సాయికిరణ్ మాదిగ,పాకాల హరివర్ధన్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.ఆలేరు మున్సిపాలిటి మొదటి వార్డు నూతన ఎమ్మార్పియస్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా పాకాల హరీష్ మాదిగ,అధ్యక్షులుగా పుల్లూరి రవి మాదిగ,ప్రధాన కార్యదర్శిగా పాకాల ఉపేందర్ మాదిగ,అధికార ప్రతినిధిగా బిచ్చల రాము మాదిగ, కార్యదర్శిగా పాకాల శ్రీకాంత్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా దండెం సాయిబాబా మాదిగ, రొడ్డ శ్రీ చరణ్ మాదిగ,బిచ్చల లక్ష్మణ్ మాదిగ,ఉపేందర్ మాదిగ,రాములు మాదిగలు మరియు ఆలేరు మున్సిపాలిటి మొదటి వార్డు నూతన ఎంఎస్పీ కమిటీ అధ్యక్షులుగా పాకాల ఉపేందర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ముక్క స్వామి మాదిగ,అధికార ప్రతినిధిగా రామగాళ్ల బాస్కర్ మాదిగ,కార్యదర్శిగా దండెం శ్రీనివాస్ మాదిగ,కార్యవర్గ సభ్యులుగా తాండ్రా నరేందర్ మాదిగ,ఖాతా దేవేందర్ మాదిగలు మరియు ఆలేరు మున్సిపాలిటి మొదటి వార్డు నూతన ఎమ్మెస్సేఫ్ కమిటీ అధ్యక్షులుగా పాకాల శివగణేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా బిచ్చల యశ్వంత్ మాదిగ,అధికార ప్రతినిధిగా పుల్లూరి మనోజ్ మాదిగ, కార్యదర్శిగా పాకాల అఖిల్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా పాకాల వినయ్ మాదిగ,రొడ్డ సాయి కిరణ్ మాదిగ,పాకాల హరివర్ధన్ మాదిగలు ఎన్నికయ్యారు.

## రక్తదాతలను సన్మానించిన గుండెపంగు రమేష్




కోదాడ, జూన్ 14 (మీడియా టుడే)-: ప్రపంచ రక్త దాతలు దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద సూర్యాపేట జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో రక్తదానంపై విశేష కృషి చేస్తున్న రక్తదాతలను గుర్తించి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివేళలా ముందుండి రక్త దానం చేయిస్తూ ఎందరినో ప్రాణాల నుంచి కాపాడుతున్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సేవలకు గుర్తించి వారిని కోదాడ పట్టణ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేషయ్య చేతుల మీదుగా వారిని సత్కరించడం జరిగిందని సూర్యాపేట జిల్లా చిరంజీవి యూత్ అధ్యక్షులు రమేష్ తెలిపారు. రక్తదానంలో విశేష సేవలు ఇచ్చిన వారిని సత్కరించిన వారిలో ఎంబిఎం ట్రస్ట్ వ్యవస్థాపకులు మాతంగి సురేష్, స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చారుగుండ్ల రాజశేఖర్, ఏ వన్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు షేక్ నజీర్, కుడుముల రాంబాబు, గుండెపంగు.రవి, షేక్ హుస్సేన్, చిత్తలూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మృతి

రాయికల్-మీడియా టుడే-జూన్ 14:



రాయికల్ పట్టణానికి చెందిన ఎనగందుల లింగం గౌడ్ గుండె పోటుతో ఆదివారం మృతి చెందారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలకంగా బాధ్యతలు నిర్వహించి స్వరాష్ట్ర కాంక్షను ఆనాటి ప్రభుత్వాలకు వినిపించడంలో ఆయన కృషి అనిర్వచనీయమని పలువురు గుర్తు చేసుకున్నారు. స్వ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఆయన సతీమణి ఏనుగందుల ఉదయశ్రీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సేవలందించారు. ఆయన సేవలను స్మరించకుంటు ప్రజా నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతిమ యాత్రలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యమ కారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఐఐటీలో సీట్ సాధించిన శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ విద్యార్థి



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్ 14:
ఇటీవల ప్రకటించిన జేఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ విద్యార్థి తేజావత్ అఖిల్ నాయక్ ఆలిండియా ర్యాంక్ 1122 తో కేరళ రాష్ట్రంలోని డియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పాలక్కడ్ లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించాడు. అఖిల్నాయక్ వడపర్తిగ్రామంలోని శ్రీనివాస్ రామానుజన్ హైస్కూల్లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి పదవ తరగతిలో స్కూల్ టాపర్గా అట్లాగే ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 983 మార్కులు సాధించి, ఐఐటీ అడ్వాన్స్ లో 1122 ర్యాంకు సాధించారు. దీంతో అఖిల్నాయక్కు ఆ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై తల్లిదండ్రుల ఆందోళన



కోదాడ, జూన్ 14 (మీడియా టుడే)-: పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల భారం మోపుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా యాజమాన్యాలు తమ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, టైలు, బెల్టులు, షూస్ వంటి వస్తువులను కూడా పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అదనపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని అంటున్నారు. విద్య వ్యాపారంగా మారిందని, ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఊరి బడిని కాపాడుకోవటం కోసం తపన పడుతున్న
# రాఘవాపురం సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్

ఆలేరు నియోజకవర్గం, జూన్14(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామ ప్రథమ పౌరులు యరుకల యతీశ్వర్ గౌడ్ స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవటానికి తన వంతుగా కృషిచేస్తూ గ్రామ పజలలో అవగాహన కోసం వారు మాట్లాడుతూ నేను నా ఊరు నా బడి నేను కాపాడుకుంటానని గ్రామ ప్రజలకు పెద్దలకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు నాయొక్క నమస్సుమాంజలి. మన బడిలో మీ పిల్లల్ని చేర్పించండి మంచి విద్యను అందించే బాధ్యతను నేను తీసుకుంటా ప్రైవేటు పాఠశాల కున్న సదుపాయాలు ఏ ఒక్కటి కూడా తీసిపోకుండా మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను నేను తీసుకుంటా నేను నిన్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లినప్పుడు ప్రతి ఇంటికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.వారి సంవత్సర ఫీజు లక్షల రూపాయల పైమాట అందులో కొందరు పెట్టే స్తోమత లేకున్నా నా కొడుకు లేదా కూతురు ప్రైవేటు పాఠశాలకు వెళ్లి చదివితే చాలు అనుకుంటున్నారు .పైన చెప్పిన విధంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు:(1)మీ పిల్లల్ని ఉదయం 9 గంటలకు బడికి పంపిస్తే ఉపాధ్యాయులు 9 గంటల నుంచి 4 గంటల వరకు వారి బాధ్యత.(2) ఊర్లో ఉన్న పిల్లలందరికీ సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు నా బాధ్యత నా సొంత ఖర్చులతో ట్యూషన్ మాస్టర్ ను పెట్టించి వాళ్లను తీర్చిదిద్దే బాధ్యతను నేను తీసుకుంటాను (3) ప్రతి 15 రోజులకు ఒకసారి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తాం తల్లిదండ్రులు ఇద్దరు వచ్చి నా పిల్లలు ఈ15 రోజులు ఏం నేర్చుకున్నారని చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులది.(4)ప్రైవేట్ స్కూలుకు దీటుగా డిజిటల్ ప్రొజెక్టర్ క్లాసులు.(5)ప్రైవేట్ స్కూల్ స్టడీ మెటీరియల్ బేస్ చేసుకుని మన బడిలో కూడా అదే మెటీరియల్ తో విద్యాబోధన.(6) ప్రైవేట్ స్కూల్ కు దీటుగా పిల్లల ఆట వస్తువులు మనబడిలో కూడా.(7)దూరం ఉన్న పిల్లల కోసం ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని చేపిద్దాం (మినీ వ్యాన్ లేదా ఆటో).(8)ఒక వార్షిక సంవత్సరంలో రెండు సార్లు విహార యాత్రలకు తీసుకెళ్లడం.(9)అవసరం ఉన్న మేరకు ఒక విద్య వాలంటరీనీ ఏర్పాటు చేసుకోవడం.(10) విద్యార్థినీ విద్యార్థుల వినోదం కోసం ఒక సంవత్సరంలో సినిమాకు తీసుకెళ్లడం.(11)ఒక సంవత్సరానికి ఒకసారి సైన్స్ వేరు ప్రోగ్రాంను ఏర్పాటు చేయడం.(12)గవర్నమెంట్ సహకారంతో ఉదయం పౌష్టికాహారం అందించడం(రాగి జావా పాలు గుడ్లు).(13)ఒక సంవత్సరం తిరిగే లోపల ప్రతి విద్యార్థినితో ఇంగ్లీష్ మాట్లాడే విధంగా చూసుకుంటాం. మనసా వాచా కర్మన నా ఊరి కోసం నా బడి కోసం మన పిల్లల ఉన్నతమైన భవిష్యత్తు కోసం తూచా తప్పకుండా నా బాధ్యతను నిర్వర్తిస్తానని మీ అందరి ఆదరభిమానాలతో మన ఊరి పాఠశాలను కాపాడుకుందామని కోరుకుంటున్నాను అని సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్ అన్నారు.

## ఇటీవల మృతి చెందిన ఉపాధి హామీ కూలీ కుటుంబానికి ఉపాధి హామీ కూలీలు ఆర్థిక సహాయం

ఆలేరు నియోజకవర్గం, జూన్14(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన వర్రె అయిలి మల్లు తండ్రి లక్ష్మయ్య ఇటీవల(జూన్ 4తారీఖున ఉదయం ఉపాధి హామీ పనికి వచ్చి పని చేసి బోజనం చేసే సమయంలో ఎండల తీవ్రత వలన చాతి నొప్పి వలన ఇంటికి వెళ్ళటం జరిగింది.ఇంటికి వెళ్లిన తదుపరి వారు మృతిచెందారు. తోటి కూలి మా మధ్యన లేకుండా వెళ్లినందున వారి కుటుంబ మునకు మాప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ, వారి కుటుంబముకు మా వంతుగా కూలీలం అందరం సహాయ సహకారాలు అందించాలని,ఆర్థికంగా కూలీల అందరము కలిసి నిర్ణయించుకోవటం జరిగింది.అందువలన ఆదివారం రోజు వర్రె ఆయిల్ మల్లు భార్య కవితకు,వారి కుమారుడు, కూతుర్లకు ఉపాధి హామీ కూలీల వంతు సహకారంగా 10,180/- రూపాయలను కూలీలు అందరం కలిసి వారి చేతికి అందించటం జరిగింది. దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఎంతో కొంత ఓదార్పును కలిగించుటకు సాటి మనిషి పట్ల సానుభూతితో మా వంతు



సహకారం చేయడం జరిగింది.సహకరించిన ప్రతి కూలికి కృతజ్ఞతలు తెలుపుతున్నాననీ అన్నారు.ఈ కార్యక్రమంలో కూలి సంఘం నాయకుడు కొమ్మ గళ్ళ చంద్రయ్య,వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్, శ్రమ మిత్ర సహాయకుడు పురుషోత్తం,మేట్స్ కొడారీ మాధవి,గురుకు శ్వేత,బొడ్డుపల్లి రేణుక,పంజాల రజిని,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మండల కుమ్మరుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక




ఆలేరు నియోజకవర్గం,జూన్ 14 (మీడియా టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ఆదివారం రోజు మండల సర్వసభ్య సమావేశంలో కుమ్మరుల నూతన బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమ్మరులు ఐక్యతతో ముందుకు రావాలి. ఐక్యతతోనే రాజకీయ శక్తి వస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం(టిఆర్కేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం,ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్,కోశాధికారి తాడూరి ఆంజనేయులు,అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేష్ ఆదేశాలతో యాదగిరిగుట్ట మండలం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండల బాధ్యతలు తీసుకున్న వారు బాధ్యతతో ఉండాలని, కులానికి సమయం ఇవ్వాలని అన్నారు. కుమ్మరులలో ఐక్యత ముఖ్యమని, అది ఉంటేనే మనకు రాజకీయ చైతన్యం వస్తుందని, తద్వారా మన హక్కులను సాధించుకునే దిశగా ప్రయత్నం చేయవచ్చునని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలంటే మనందరం సంఘటితం కావాలని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో ముందుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షునిగా ములుగు నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తదనంతరం యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా కొరటూరి మచ్చేందర్,ప్రధాన కార్యదర్శిగా కుందనపల్లి సిద్ధులు,కోశాధికారి దేవరుప్పల బిక్షపతి, గౌరవాధ్యక్షులు పారెల్లి సిద్ధులు, ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం లక్ష్మయ్య దొమ్మాటి వేణుగోపాల్, బేతాళ వెంకటయ్య,ఉద్యోగ విభాగం అధ్యక్షులు కుందనపల్లి సిద్దిరాములు,ప్రధాన కార్యదర్శి కట్కూరు రమేష్,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు కందుకూరి యాదయ్య,ప్రధాన కార్యదర్శి కాటుకూరి నరసయ్య,యువత విభాగం అధ్యక్షులు గంగాదారి సాగర్ లను 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో యాదగిరిగుట్ట మండల కుమ్మర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్, సలహాదారులు గంగాధర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాట మహేష్, జిల్లా కార్యదర్శి గుమ్మడిల్లి రమేష్, ఉద్యోగ విభాగశీ అధ్యక్షులు తాడూరి సత్యం, యువత విభాగం అధ్యక్షులు జివిలీకపల్లి వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి గుమ్మిడెల్లి భాస్కర్ల తోపాటు యాదగిరిగుట్ట మండల 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మర సంఘం సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 57వసారి రక్తదానం చేసిన డా. ఏలేటి రాజశేఖర్ రెడ్డికి గవర్నర్ ప్రశంసలు



మెదక్ జిల్లా రామాయంపేట, మీడియా టుడే జూన్ 14: రక్తదానం ప్రాణదానమని, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు నుంచి నలుగురికి ప్రాణదానం చేసిన వారవుతారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, శివ ప్రతాప్ శుక్ల పేర్కొన్నారు. ప్రమాద పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది మృత్యువు అంచున నిలుస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రాజ్ భవన్లోని సంస్కృతి భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాయంపేటకు చెందిన లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి 57వసారి రక్తదానం చేశారు. ఆయన సేవా స్ఫూర్తిని అభినందించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ రాష్ట్ర చైర్మన్ డి. దాన కిషోర్, సీఈఓ ప్రొఫెసర్ ఏ. శ్రీ రాములు, కామారెడ్డి ఆర్కే సంస్థల అధినేత ఎం. జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలను, రక్తదాన సేవలకు సహకరించిన దాతలను గవర్నర్ సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదానం ద్వారా మరింత మంది ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## నడిగూడెం సర్పంచ్ ని సన్మానించిన మిత్రులు.



నడిగూడెం, జూన్ 14(మీడియా టుడే)-:
నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల నడిగూడెం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మిత్రుడు దున్నా శ్రీనివాస్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న పాఠశాలలో చదువుకొని మాకు పరిచయం ఉన్న వ్యక్తి నడిగూడెం సర్పంచ్ గా ఎన్నిక కావడం మాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని, గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని వారు కోరారు.గ్రామాభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. సన్మానించిన వారిలో జంపాల శ్రీనివాస్,యం సందీప్ కుమార్,దారా వెంకటేశ్వర్లు,కే శ్రీనివాస్ చారి, గులాం మహమ్మద్ జానీ,మరియమ్మ తదితరులు ఉన్నారు.

## సమాజ సేవకు గుర్తింపు లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి 320ణలో పాక నవీన్ బాబు లయన్‌గా ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్ జూన్ 14(మీడియా టుడే):**
సమాజానికి ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా పాక నవీన్ బాబు ని లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి 320ణ (ూఆశీఅం జశ్రీబఎ శీట ఖశీఅ 320ణ)లో అధికారికంగా 'లయన్‌గా' (ూఆశీఅ) నియమిస్తూ ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో సమాజ సేవకు ప్రాణం పోస్తూ, పేదల సహాయం, విద్యావంతులకు సహకారం అందిస్తూ వస్తున్న పాక నవీన్ బాబు సేవలను లయన్స్ క్లబ్ భారీగా ప్రశంసించింది. ఆయన సేవా తత్వాన్ని గుర్తించి, వాలంటీరింగ్‌లో ఆయన చూపిస్తున్న ప్రతిభకు గాను ఈ గౌరవం లభించింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు, జిల్లా అధికారులు మరియు ఇతర సీనియర్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. పాక నవీన్ బాబు లయన్స్ జట్టులో చేరడం ద్వారా క్లబ్ బలం మరింత పెరిగిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందికి సేవ చేయడానికి ఇది దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయడం నాకు ఎప్పుడూ గర్వకారణం. లయన్స్ క్లబ్ వంటి గొప్ప సంస్థలో భాగమవడం వల్ల నా సేవలకు మరింత వేగం పుంజుకుంటుంది. అవసరార్థులకు ఎప్పుడూ అండగా ఉంటానని అని ప్రతిజ్ఞ చేశారు.

## మీరుచేసేఒకరక్తదానంమరొకరికి కొత్త జీవితాన్ని అందించే అమూల్యకానుక

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 29వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి వీడియో టుడే జూన్ 14:**



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగాఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన భూపాలపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 29వ వార్డు కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ రక్త దాన దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మీరు చేసే ఒక రక్తదానం మరొకరి కొత్త జీవితాన్ని అందించే అమూల్యమైన కానుక అన్నారు. రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటండి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మరియు 5వ వార్డ్ కౌన్సిలర్ కట్ల పూర్ణచందర్ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి మంచి సేవలు మరెన్నో చేయాలని రక్తదానం ప్రాణదానం అంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తోటి వారికి సహకరించాలని అన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బసుల్లో ఆర్టీ ఏ భద్రత ప్రమాణాలు ఎక్కడ

**స్కూల్ బస్సులపై తల్లి దండ్రులు ప్రశించాలి**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 14**



ఖూఖీ× జిల్లా అధ్యక్షులు వేల్పుల జగన్‌ఫిట్నెస్ లేని బస్సు లను సీజ్ చేసే ఆర్టిఏ అధికారులు ఎక్కడ అనీ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ.... ప్రైవేట్ స్కూల్ యజమాన్యం పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జిల్లా మండల విద్య అధికారులు ఎక్కడ అనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాలు లేకుండా స్కూల్ బసుల్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. పరిమితికి మించి తీసుకెళ్తున్నారని దీని ద్వార విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . భద్రతా ప్రమాణాలలో 1లి పరిమితికి మించి తీసుకెళ్లరదు 2లి బస్సులు పీట్ నేస్ తప్పని సరిగా కలిగి వుండాలి 3లి డ్రైవర్లు అనుభవం కలిగి , లైసెన్స్ తప్పని సరిగా వుండాలి4లి పాస్ట్ ఎయిడ్ బాక్స్ , ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫైర్ సేఫ్టి వుండాలి 5 పిల్లలను భద్రతాగా చూసుకునే అటెండర్ వుండాలని డ్రైవర్లు,అటెండ్రాల స్థితి గతులు తెలుసుకొని పెట్టుకోవాలని ఈ లాంటి ప్రమాణాలు లేని బస్సు లను సీజ్ చేసే విధంగా ఆర్టీవో అధికారులు చూడాలని లేని పక్షాన ఎక్కడిక్కడ బస్సులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి,కిషోర్ పాల్గొన్నారు.

## యూరియా కోసం ఇక క్యూలు అవసరం లేదు

**- నేటి నుంచి యూరియా బుకింగ్ యాప్ అందుబాటులో**

**- రైతులు ముందస్తుగా బస్తాలు బుక్ చేసుకోవాలి**

**మరిపెడ,జూన్14**

రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా బుకింగ్ యాప్ నేటి నుంచి అందుబాటులోకి వచ్చినట్లు వ్యవసాయ మండల అధికారి వీరా సింగ్ తెలిపారు. మరిపెడ మండల పరిధిలోని రైతులు ఈ యాప్‌ను వినియోగించుకొని తమకు అవసరమైన యూరియా బస్తాలను ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేసిన లేదా త్వరలో సాగు చేయనున్న పంటల వివరాలను యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు నమోదు చేసిన పంటల విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా కేటాయింపు జరిగే అవకాశం ఉన్నందున ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. యూరియా పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవడం వల్ల రైతులకు సులభంగా యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతీక గా ప్రభుత్వ పాఠశాలలు కలెక్టర్

**ప్రభుత్వ పాఠశాలలు 928, ప్రైవేట్ 109 మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయి**

**1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. కలెక్టర్**

**మా విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకాలుగా నిలుస్తున్న మా ఉపాధ్యాయులకు శుభాభినందనలు**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 14**
ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచన. తరగతి గదుల్లోకి కొత్త ఉత్సాహంతో విద్యార్థినీ విద్యార్థులు అడుగు పెట్టాలి క్రమశిక్షణతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలి:పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం మరియు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా, మొదటి రోజే విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని స్పష్టం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులకు భరోసామెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో విద్యా ప్రణాళికకు రూపొందించుకొని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సోమవారం నుంచి పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు 928 , ప్రైవేట్ పాఠశాలలు 109. మొత్తం 1037 స్కూల్స్ పునఃప్రారంభమవుతున్నాయని అందులో ప్రభుత్వ 83,000 , ప్రైవేటు 43,000 మొత్తం 1,26,000 మంది విద్యార్థులు బడిబాట పట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ కొత్త పుస్తకాలు, విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఒకటో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్వాగత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సాధించారన్నారు.. హాజరు శాతం పెంపు, డిజిటల్ బోధనకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని తెలిపారు. విద్యార్థి విద్యార్థులు నూతన ఉత్సాహంతో పాఠశాలలో అడుగు పెట్టాలన్నారు కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య నందిస్తున్నామని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పంపించే బాధ్యత తల్లితండ్రుల దేనని గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరాన్ని మనం ప్రారంభిస్తున్న ఈ తరుణంలో, మన పాఠశాల సామరస్యంతో, విజయంతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## జిల్లాలో సవాళ్లను అధిగమించి వరి ధాన్యం సేకరణ పూర్తి

**వనపర్తి జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కాశి విశ్వనాథ్**

**జిల్లాలో ముగింపు దశకు చేరుకున్న ప్రొక్యూర్మెంట్ ప్రక్రియ**

**రాష్ట్రవ్యాప్త ధాన్య సేకరణలో 12వ స్థానంలో వనపర్తి**

**మొదటిసారిగా 42 గోడౌన్లలో నిల్వ సౌకర్యం; డిఫాల్ట్ మిల్లర్లపై లీగల్ యాక్షన్**

**నాణ్యతా ప్రమాణాల (ఖీూూ) మేరకే తరుగు కటింగ్.. తప్పుడు ఆరోపణలను నమ్మొద్దు**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 14)**
వనపర్తి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా ముగింపు దశకు చేరుకుందని, ఎదురైన అన్ని రకాల సవాళ్లను అధిగమిస్తూ రికార్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేశామని వనపర్తి జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కాశి విశ్వనాథ్ స్పష్టం చేశారు. ఆదివారం ఐ డి ఓ సి లోని జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతి మరియు ఎదురైన సమస్యలపై పూర్తి వివరాలను వెల్లడించారు. జిల్లాలో ఈ రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని, ఇప్పటివరకు మొత్తం 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) కాశి విశ్వనాథ్ తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో, అంటే సోమవారం నాటికి ఈ కొనుగోలు ప్రక్రియను వంద శాతం సకాలంలో పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్య సేకరణలో వనపర్తి జిల్లా ప్రస్తుతం 12వ స్థానంలో ఉందన్నారు. యాదాద్రి, సిద్దిపేట, జనగాం వంటి జిల్లాలు ఇంకా భారీగా సేకరించాల్సి ఉండగా.. వనపర్తి జిల్లాలోనే అత్యంత వేగంగా ప్రక్రియ ముగుస్తోందని వివరించారు. 42 గోడౌన్ల ఏర్పాటుఈసారి జిల్లాలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్లామని, హిస్టరీలో మొదటిసారిగా 42 గోడౌన్లను నిల్వ కేంద్రాలుగా వినియోగించుకున్నామని డీఎస్ఓ తెలిపారు. ఎవరైతే డిఫాల్ట్ మిల్లర్లు ఉన్నారో, వారిని నిల్వ పాయింట్లుగా మార్చి.. పౌరసరఫరాల సంస్థ (జూజ) సిబ్బందిని నియమించి, స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ఎ (ూఔజ) ద్వారా పర్యవేక్షించామన్నారు. జిల్లా పరిధిలోని 62 జెన్యూన్ మిల్లులలో ధాన్యం దించామని, అవసరమైతే ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్ జిల్లా గోడౌన్లకు కూడా ధాన్యాన్ని పంపుతున్నామని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ ప్రస్తుతం 77 శాతానికి చేరిందని, మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఏ జిల్లాకు ఎంత ఇచ్చామనే పూర్తి క్లారిటీ వస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 358 కోట్ల వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నగదును చెల్లించడం జరిగిందని తెలిపారు. లేట్ హార్వెస్టింగ్ రవాణా సవాళ్లు:గత ఏడాదితో పోలిస్తే ఈసారి 20 రోజులు 'లేట్ హార్వెస్టింగ్' (పంట ఆలస్యంగా రావడం) జరిగిందని తెలిపారు. గతంలో మే 5 నుంచే పంట రాగా, ఈసారి మే 24న మొదటి బండి లోడ్ అయిందన్నారు. వ్యవసాయ శాఖ (ణూూ) నివేదికల ఆధారంగానే కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, ఏప్రిల్ నెలలోనే అధికారులకు శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు వేబిక్స్ ద్వారా తహసిల్దార్లు, ఏపీఎం లు, సీఈఓ లు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ క్షేత్రస్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు రెక్టిఫై చేశామని చెప్పారు. అన్ లోడింగ్ పాయింట్ల వద్ద సమస్యలు తలెత్తకుండా అదనపు వాహనాలను రంగంలోకి దించి రవాణాను వేగవంతం చేశామన్నారు. ఒకే వెహికల్ నెంబర్‌పై రెండు మూడు చోట్ల టెండర్లు వేశారనే ఆరోపణలపై ఋూతో పూర్తి విచారణ జరిపించామని స్పష్టం చేశారు. గన్నీ బ్యాగుల కొరతపై స్పష్టతగన్నీ బ్యాగుల కొరతపై వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. మార్క్‌ఫెడ్ (మీఖతీఎటవస) ఆధ్వర్యంలో జరిగిన మక్కల (మొక్కజొన్న) కొనుగోళ్ల కోసం లారీలు, గన్నీ బ్యాగులు డైవర్ట్ కావడం వల్లే కొంత గందరగోళం జరిగిందని, దానికి సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మార్కెట్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ డీఎం మొక్కల కొనుగోలు ప్రక్రియ చూసుకున్నారని డిఎస్ఓ తెలియజేశారు తరుగుపై రైతుల అపోహలుసాధారణంగా 100 కిలోల ధాన్యానికి 68 కిలోల బియ్యం రికవరీ ఇవ్వాల్సి ఉంటుందని, తాలు పర్సంటేజ్ ఎక్కువగా ఉన్నప్పుడే మిల్లర్లు తరుగు డిమాండ్ చేస్తారని వివరించారు. అయినప్పటికీ, సెంటర్ ఇన్చార్జిలు, మీడియా మిత్రులు రైతుల నుంచి ఫిర్యాదులు రాగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను క్షేత్రస్థాయికి పంపి, మిల్లర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కరించామని, బలవంతంగానైనా ధాన్యం దించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. చివరగా, 2023 యాక్షన్ ప్యాడీకి సంబంధించిన కొందరు మిల్లర్లు కోర్టు మెట్లు ఎక్కినందున కోర్టు పరిధిలో కలవు , వాటిని డీఎం ఎంఎ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. బసవేశ్వర రైస్ మిల్‌కు సంబంధించి, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశలో ఉండగా, సంబంధిత మిల్లు యాజమాన్యం ధాన్యం సేకరణకు అంగీకరించిన నేపథ్యంలో, రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం నిబంధనల మేరకు దాన్యం దిగుమతి చేయడం జరిగిందని తెలిపారు.

## వ్యక్తి నిర్మాణం..ధర్మ పరిరక్షణే సంఘ ధ్యేయం





**రాయికల్-మీడియా టుడే-జూన్ 14:**
వ్యక్తి నిర్మాణం..ధర్మ పరిరక్షణే సంఘ ధ్యేయమని కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ అన్నారు. రాయికల్ పట్టణంలోని గుడికోట ఆవరణలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సద్భావన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం రాయికల్ మండల కేంద్రంలోని గుడికోట ఆవరణలో అన్ని కులాల మండల స్థాయి నాయకుల సద్భావన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్, మేడిపెల్లి, భీమారం, కోరుట్ల మండలాలకు చెందిన వివిధ కుల సంఘాల పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలు, పర్యావరణ పరిరక్షణ, పంచ పరివర్తన్ విస్తృతంగా చర్చించారు. కుటుంబ ప్రభోధన్ లో భాగంగా కుటుంబ వ్యవస్థ బలోపేతం, వారానికి ఒకసారి కుటుంబంతో కలిసి దేవాలయ దర్శనం, కలిసి భోజనం, భజనలు, తీర్థయాత్రలు చేయడం. పిల్లలకు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చెప్పడం, ఇంట్లో మాతృభాషలో మాట్లాడడం చేయాలని సూచించారు. సామాజిక సమరసతలో భాగంగా కుల, మత భేదాలు లేకుండా అందరం ఒకటిగా జీవించాలి అనే సందేశంతో పాటు మనమంతా హిందువులం-మనమంతా బంధువులం, గడపలోపలే కులం, గడప దాటితే హిందువులం అనే భావనను బలపరిచాలన్నారు. వ్యక్తి నిర్మాణం, ధర్మ పరిరక్షణే సంఘం ధ్యేయమని చెప్పారు. సంఘం నిత్యశాఖల ద్వారా దేశభక్తి, సేవాభావం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దుతుందని వివరించారు. సమాజంలో ఐక్యతతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, నాయకులు కూనారపు భూమేష్, కార్యక్రమ సంయోజక్ తోపారపు రవీందర్, సహసంయోజక్ ఎద్దండి ముత్యంపు రాజు, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, ఖండ సహకార్యవాహ్ మెండె అంజయ్య, జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ, రాయికల్ నగర కార్యవాహ్ చెంగలి మహేష్, గన్నవరం గంగాధర్, తురగ రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, కాయితి గంగాధర్, బొంగోని భూమాగౌడ్, ఇటిక్యాల విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్, కురిసెంగ వేణు, సామల్ల సతీష్, దాసరి గంగాధర్, కాస శంకరచారీ, రామరాజు, చెంగలి గంగాధర్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, ఏనుగు ముత్యం రెడ్డి, సాయిరాజ్ గౌడ్, వాకిటి గంగారెడ్డి, తిరుపతి నాయక్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్

సోషల్ మీడియాలో ట్రోలింగ్ కారణంగా గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, మౌనంగా భరించిన బుట్టబొమ్మ పూజా హెగ్డే, తాజాగా నోరు విప్పింది. తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ, ట్రోలర్స్‌కి సరైన సమాధానం ఇచ్చింది. 'నాకు ఇన్‌స్టాలో 30 మిలియన్ల కంటే ఎక్కువమంది ఫాలోవర్లున్నారు. అంతమాత్రాన నా సినిమా విడుదలైతే వారంతా టికెట్లు కొంటారని అనుకోవడం పొరపాటు. సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది జస్ట్ నంబర్ అంతే. అది సినిమా విజయంపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. ఇండస్ట్రీలో కొంతమందికి సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల ఫాలోవర్లే ఉంటారు. కానీ థియేటర్లలో వారికి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్. వారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల కలెక్షన్లు రాబడతాయి. నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్. దీన్ని బట్టి నేను చెప్పేదేంటంటే.. నాలాంటి హీరోయిన్లకు ప్రేక్షకులే ముఖ్యం. ఏమాత్రం ఉపయోగం లేని ఇన్‌స్టా ఫాలోవర్స్ కాదు' అంటూ ఘాటుగా స్పందించింది పూజా హెగ్డే.



# డ్యాన్స్.. నా ఫిట్‌నెస్ మంత్రం

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్. దక్షిణాది చిత్రసీమలో మరో అడుగు వేసింది. దేవరతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. 'పెద్ది'తో పెద్ద సక్సెస్ తన బుట్టలో వేసుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో సత్తా చాటింది. ఈ సందర్భంగా జగదేకవీరుడి కుమారుడితో జతకట్టిన ఈ అతిలోక సుందరి కుమార్తె పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి. చాలామంది కాలక్షేపం కోసం డ్యాన్స్ నేర్చుకుంటారు. నేను ఇష్టంతో నేర్చుకున్నాను. నాకు డ్యాన్స్ అంటే ఒక ఎమోషన్. శాస్త్రీయ నృత్యం అంటే మహా ఇష్టం. కథక్ నేర్చుకున్నాను. ఇప్పటికీ నృత్య సాధన కొనసాగిస్తూనే ఉన్నా. ఇది నాకు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించింది. ఎవరైనా బరువు తగ్గాలనుకుంటే రామ్‌చరణ్‌తో కలిసి డ్యాన్స్ చేస్తే చాలు.. సింపుల్‌గా వెయిట్‌లాస్ అవుతారు. మేము మూడు, నాలుగురోజులపాటు సాంగ్ షూటింగ్ చేసినప్పుడు చివరిరోజు డ్యాన్సర్లందరూ స్లిమ్‌గా అయినట్లు నాకు అనిపించింది. అంతలా డ్యాన్స్ చేసేస్తారు. తన వేగాన్ని అందుకోవడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో డీప్‌ఫేక్, ఏఐ ఆధారిత ఫొటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ఘటన 15 ఏళ్ల వయస్సులో నాకే ఎదురైంది. ఇంటర్నెట్‌లో లోపించిన నైతికత ఆ క్షణంలో నాకు తెలిసొచ్చింది. ఆ పీడకల ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంది. మా అమ్మ సినీ ఇండస్ట్రీలో ఒక తారలా మెరిసింది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన పాత్రల్లో అలరించింది. అందుకే ఆమెకు అభిమాని కానివారంటూ ఎవరూ ఉండరు. నేను కూడా ఆమె అభిమానినే. అమ్మకు తగిన వారసురాలు అనిపించుకునే ప్రయత్నం చేస్తాను. వ్యక్తిగత జీవితాన్ని చెప్పుకొంటే కూడా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టి కొంతమంది పైశాచిక అనందాన్ని పొందుతున్నారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని నా జీవితంలో ఎదురైనా ఓ బాధాకరమైన విషయాన్ని బహిరంగంగా మాట్లాడాను. ఆ సమయంలో మానసికంగా చాలా కుంగిపోయి, కొంతకాలం మద్యం వైపు మళ్లిన విషయాన్ని కూడా నిజాయతీగా చెప్పాను. దానికి కూడా తప్పుడు ప్రచారం చేశారు. పాడ్‌కాస్ట్ నిర్వాహకులు స్పష్టత ఇచ్చేలోపు ఆ అబద్ధం ప్రపంచమంతా పాకిపోయింది. నాకు తెలుగు రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. పెద్ది షూటింగ్ ప్రారంభంలో తెలుగు డైలాగులు చెప్పడానికి పెద్ద పెద్ద కసరత్తులే చేశాను. ఆ టైంలో రామ్‌చరణ్ నాకు ఎంతో సహకరించారు. డైలాగులు నేర్పిస్తూ నాలోని కంగారును పోగొట్టారు. ఆయన సెట్‌లో బుద్ధుడిలాగా ప్రశాంతంగా ఉంటారు. టాలీవుడ్‌లో ఇది రెండో సినిమా అయినా రామ్‌చరణ్ సహకారం వల్లే నా నటన మెరుగైంది.



## మళ్లీ అలాంటి పాత్రల కోసం ఎదురుచూస్తున్నా..

### మనసులోని కోరిక బయటపెట్టిన కీర్తి సురేశ్

ఖవవతీష్ట్రం ాబతీవంష్ట్ర । దక్షిణాది చిత్రసీమలో అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కథానాయిక కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తాజాగా తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'మహానటి'లాంటి పాత్రలు మళ్లీ చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్, తన కెరీర్‌లో అత్యంత కీలకమైన చిత్రంగా నిలిచిన 'మహానటి' గురించి మాట్లాడారు. ఆ సినిమా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని, నటిగా తనకు కొత్త గుర్తింపును తీసుకొచ్చిందని చెప్పారు. ఇప్పటికీ ఆ చిత్రాన్ని గుర్తు చేసుకుంటే ఎంతో భావోద్వేగానికి గురవుతానని తెలిపారు.

దివంగత మహానటి సావిత్రి జీవితకథ ఆధారంగా తెరకెక్కిన 'మహానటి' చిత్రంలో నటించే అవకాశం వచ్చినప్పుడు మొదట చాలా భయపడ్డానని కీర్తి గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభ దశలోనే అంతటి గొప్ప నటీమణి పాత్రను పోషించడం చాలా పెద్ద బాధ్యతగా భావించానన్నారు.

### అభిమానులను హెచ్చరించిన

## హీరోయిన్ మీనాక్షి చౌదరి

'లక్కీ భాస్కర్' సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్‌ను స్క్రీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్‌లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. అందులో ముఖ్యంగా అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'వృషకర్మ' చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103